నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
శనివారం | 11 మే 2024 | పేజీలు 8

# ప్రజలందరి ఆదాయం పెంచుతా

◆ శ్రీనివాసా క్లాత్ మార్కెట్, షరాఫ్ బజార్‌లో టీజీ భరత్ భరోసా యాత్ర

**కర్నూలు,మేజర్‌న్యూస్ :** కర్నూలు ఎమ్మెల్యేగా తనను గెలిపిస్తే ప్రజలందరి ఆదాయం పెంచుతానని కర్నూలు నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి టీజీ భరత్ అన్నారు. నగరంలోని శ్రీనివాసా క్లాత్ మార్కెట్, షరాఫ్ బజార్‌లో ఆయన టీజీ భరత్ భరోసా యాత్ర చేపట్టారు. ఈ యాత్రలో ఆయన కుమారుడు టిజి విభు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భరత్ ప్రతి దుకాణానికి వెళ్లి వ్యాపారులను కలిసి తనకు ఓటు వేయాలని కోరారు.ఆరు గ్యారెంటీల మేనిఫెస్టోతోపాటు బ్యాలెట్ పేపర్ అందించారు. ఎమ్మెల్యేగా తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు. గడిచిన పదేళ్లలో అభివృద్ధి శూన్యమన్నా రు. ప్రజా సేవ కోసమే రాజకీయాల్లో ఉన్నానని.. ఒక్క అవకాశం ఇస్తే కర్నూలు రూపు రేఖలే మార్చేస్తానని అన్నారు. పారిశ్రామికవేత్తగా తనకు ఉన్న అనుభవంతో కర్నూలుకు పరిశ్రమలు తీసుకువస్తానని హామీ ఇచ్చారు. ఒక్క పరిశ్రమ వచ్చినా వేలాది మిగతా 2లో


ఎన్నికల ప్రచారంలో కొండారెడ్డి బురుజు వద్ద కొడుకుతో టీజీ. భరత్

# నేటితో ప్రచారానికి తెర

- షురూ అయిన డబ్బు పంపిణీ
- రూ.2,500 పైనే పలుకుతున్న ఓటు విలువ
- ఎక్కడ చూసినా డబ్బు సంచులే
- గ్రామీణ ప్రాంతాల్లోనూ పెరిగిన ఓటు విలువ
- వైకాపా -ఎన్డీఏ కూటమి మధ్య ప్రధాన పోరు
- బరిలో కాంగ్రెస్ పార్టీ, సిపిఎం, సిపిఐ అభ్యర్థులు





**కర్నూలు ,మేజర్‌న్యూస్ బ్యూరో :** సాధారణ ఎన్నికల్లో కీలక ఘట్టానికి మరో రెండు రోజుల సమయం మాత్రమే మిగిలి ఉండగా నేటితో ప్రచారానికి తెరపడనుంది. శనివారం సాయంత్రం 6 గంటల నుండి ప్రచారాన్ని ఆపేయాల్సి ఉంది. మైకులతో హోరెత్తిన వీధులు నేటి సాయంకాలం నుండి మూగబోనున్నాయి. సోషియల్ మీడియా వేదిక కూడా బంద్ కానుంది. ఏప్రిల్ 18వ తేదీ నుండి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. 29వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ పూర్తయిన తర్వాత ప్రచారం ఊపందుకుంది. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, తెదేపా అధినేత చంద్రబాబునాయుడు నోటిఫికేషన్ వెలువడక ముందే ఉమ్మడికర్నూలు జిల్లాలో పర్యటించారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా కూడా ఇద్దరూ పలుమార్లు జిల్లాలో పర్యటించారు. నాలుగు రోజుల క్రితం చంద్రబాబు నాయుడు ప్రజాగళం పేరుతో పాణ్యం నియోజకవర్గం కల్లూరులో జరిగిన సభలో పాల్గొన్నారు. మరోవైపు ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి గురువారం కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గంలో జరిగిన సభలో పాల్గొన్నారు. ఎన్డీఏ కూటమిలో భాగస్వామి అయిన భాజపా ఆదోని నియోజకవర్గం మిగతా 2లో

## సీమకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వారికే ఓటు

- జగన్మోహన్‌రెడ్డి హామీలను నెరవేర్చలేకపోయారు
- చంద్రబాబునాయుడును ముందుగానే అడుగుతున్నాము
- హైకోర్టుకు భాజపా కట్టుబడి ఉన్నా వైకాపా ప్రభుత్వమే సహకరించలేదు
- గుండ్రేవుల,వేదవతి ,ఆర్డీఎస్ ప్రాజెక్టులు కట్టాలి
- రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తే సిద్ధేశ్వరం వద్ద బ్రిడ్జి కమ్ బ్యారేజ్‌కు కేంద్రం సిద్ధం
- ఓర్వకల్లు భూములు కబ్జా కాకుండా చూశా
- రాయలసీయ హక్కుల ఐక్యవేదిక చైర్మెన్ టి.జి.వెంకటేష్

2లో



మాట్లాడుతున్న రాయలసీయ హక్కుల ఐక్యవేదిక చైర్మెన్ టి.జి.వెంకటేష్

## రిసెప్షన్ సెంటర్‌లో పకడ్బందీ ఏర్పాట్లు చేయండి

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** రాయలసీమ యూనివర్సిటీలోని రిసెప్షన్ సెంటర్లలో పకడ్బందీ ఏర్పాటు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి జి.సృజన సంబంధితాధికారులను ఆదేశించారు. శుక్రవారం సాధారణ ఎన్నికల దృష్ట్యా రాయలసీమ యూనివర్సిటీలోని అన్ని నియోజకవర్గాలకు సంబంధించి ఏర్పాటు చేసిన రిసెప్షన్ సెంటర్లు, మిగతా 2లో


ఏర్పాట్లను పరిశీలిస్తున్న దృశ్యం

## ప్రశాంత పోలింగ్‌కు పటిష్ట ఏర్పాట్లు


మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్పీ

- 1350 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్
- 335 ప్రాంతాల్లో 403 కేంద్రాల్లో మైక్రో అబ్జర్వర్లు
- నేడు ఎన్నికల ప్రచారం ముగింపు
- జిల్లా కలెక్టర్ శ్రీనివాసులు

2లో

### నేడు నంద్యాలకు
## చంద్రబాబు రాక

◆ ప్రచార పర్వంలో చివరి రోజు నంద్యాలకు

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** సార్వత్రిక ఎన్నికల ప్రచార పర్వం శనివారంతో ముగియనుంది. చివరి రోజు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు నంద్యాలకు వస్తున్నారు. నంద్యాల పట్టణంలోని రాజ్‌థియేటర్ సర్కిల్‌లో భారీ బహిరంగ మిగతా 2లో


టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు

# సీమకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వారికే ఓటు

**కర్నూలు, మేజర్‌న్యూస్‌బ్యూరో :** ఈ ప్రాంత అభివృద్ధికి ఇచ్చిన హామీలను నెరవేర్చిన రాజకీయ పార్టీకే సీమవాసులు ఓటు వేస్తారని రాయలసీమ హక్కుల ఐక్యవేదిక చైర్మన్, మాజీ మంత్రి, భాజపా నేత టి.జి.వెంకటేష్ స్పష్టం చేశారు. శుక్రవారం తమ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాయలసీమ విద్యార్థి, యువజన సంఘాల జెఏసి నేతలతో కలిసి మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాయలసీమ అభివృద్ధికి ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చాక విస్మరించారని ఆయన విమర్శించారు. ప్రతిపక్ష నేతగా కర్నూలులో జలదీక్ష చేసిన సమయంలో అధికారంలోకి వస్తే గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చిన జగన్మోహన్‌రెడ్డి ఐదేళ్లయినా దాని ఊసెత్తలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కరవుకు చిరునామాగా మారిన ఆర్డీఎస్, వేదవతి ప్రాజెక్టుల నిర్మాణాన్ని మొదట్లోనే ఆపేశారని ఆయన గుర్తు చేశారు. జగన్ రాయలసీమకు చెందిన వ్యక్తి అయినా ఈ ప్రాంత సమస్యల పరిష్కారంలో విఫలమయ్యారని ఆయన ఆరోపించారు. ఈ కారణంగానే తెదేపా అధినేత చంద్రబాబునాయుడు ముందుగానే రాయలసీమ సమస్యల పరిష్కారానికి హామీ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

**వైకాపా నిర్లక్ష్యంతోనే బ్రిడ్జి కమ్ బ్యారేజ్ రాలేదు :** కేంద్రప్రభుత్వం కొత్తగాతెలంగాణా,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలను కలుపుతూ నిర్మిస్తున్న జాతీయ రహదారిలో భాగంగా సిద్ధేశ్వరం వద్ద కృష్ణానదిపై తీగల వంతెనతో పాటు బ్యారేజ్ నిర్మాణానికి అవకాశం ఉన్నా రాష్ట్రంలోని వైకాపా ప్రభుత్వం ఎన్‌ఓసి ఇవ్వకపోవడంతో అది సాధ్యం కాలేదని టి.జి.వెంకటేష్ వివరించారు. అలాగే కెసి కెనాల్‌పై 20 టిఎంసిల సామర్థ్యంతో గుండ్రేవుల నిర్మాణ ం అవసరమని ఆయన చెప్పారు. దీని నిర్మాణం కోసం తాను తన మంత్రి పదవికి రాజీనామా చేసేంత వరకు వెళ్లానని ఆయన గుర్తు చేశారు. తెదేపా ప్రభుత్వం 2019 ఎన్నికలకు ముందు గుండ్రేవుల నిర్మాణానికి అనుమతులిస్తే ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం దాన్ని రద్దు చేసిందని ఆయన చెప్పారు. తెలంగాణా ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి ఈ రిజర్వాయర్ నిర్మించాల్సి ఉంటుందని ఆయన చెప్పారు. కర్నూలు జిల్లాలో హంద్రీనీవా ద్వారా చెరువులు నింపే కార్యక్రమాన్ని పెండింగ్‌లో ఉంచారని ఆయన వైకాపా ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి శ్రీశైలం జలాశయం నీటిని పూర్తిగా రాయలసీమకు ఇవ్వాలని ఐక్యవేదిక ద్వారా డిమాండ్ చేస్తూనే ఉన్నామని ఆయన చెప్పారు.

రాష్ట్ర విభజన సమయంలోనే రాయలసీమ హక్కుల సాధన కోసం తాను ఉద్యమం ప్రారంభించానని ఆయన గుర్తు చేశారు. ఒకవైపు సమైక్యాంధ్ర ఉద్యమంలో పాల్గొంటూనే మరోవైపు మన ప్రాంతానికి రావలసిన హక్కుల సాధన కోసం రాయలసీమ హక్కుల ఐక్య వేదికను ప్రారంభించానని ఆయన చెప్పారు. టీఆర్‌ఎస్‌ను తెలంగాణాలోనే ఢీకొన్నానని ఆయన తెలిపారు. ట్యాంక్ బండ్‌పై విగ్రహాల కూల్చివేతను అడ్డుకున్నానని ఆయన చెప్పారు. తెలంగాణాలో ఎన్నో చర్చా వేదికల్లో పాల్గొని రాయలసీమ హక్కుల సాధన అవసరాన్ని చెప్పానని ఆయన పేర్కొన్నారు. తెలంగాణావాదులు రాళ్లు వేస్తే తిరిగి ఎదుర్కొన్నానని ఆయన తెలిపారు. ఐక్యవేదిక పోరాటంతోనే కర్నూలులో రాయలసీమ యూనివర్శిటీ, ఉర్దూ యూనివర్శిటీ ఏర్పాటయ్యాయని, ఉర్దూ యూనివర్శిటీకి భవన నిర్మాణం మాత్రం ఇంకా పూర్తి కాలేదని ఆయన చెప్పారు. రాష్ట్రాన్ని విభజిస్తే కర్నూలులో మినీ సెక్రటేరియట్ నిర్మించాలని, శీతాకాల అసెంబ్లీ సమావేశాలను ఇక్కడ నిర్వహించాలని తాను డిమాండ్ చేశానని ఆయన గుర్తు చేశారు. రాయలసీమ హక్కుల సాధన కోసం మళ్లీ ఉద్యమానికి తాను సిద్ధమని ఆయన స్పష్టం చేశారు. కర్నూలులో హైకోర్టు ఏర్పాటు చేస్తానన్న జగన్ చేతులెత్తేశారని టి.జి.వెంకటేష్ అన్నారు. హైకోర్టు ఏర్పాటుకు కేంద్రం సిద్ధంగా ఉన్నా రాష్ట్ర ప్రభుత్వం సరైన ప్రతిపాదనలు చేయలేకపోయిందని ఆయన చెప్పారు. తెదేపా అధినేత చంద్రబాబు హైకోర్టు బెంచ్‌కు హామీ ఇచ్చారని, ముందుగా బెంచ్ ఏర్పాటు జరగాలని ఆయన అన్నారు. హైకోర్టు ఏర్పాటుకు కావలసిన భవనాలను నిర్మించి బెంచ్ తరలించి ఆ తర్వాత హైకోర్టు తరలించుకునే ప్రయత్నాలు చేయాలని ఆయన చెప్పారు. ఓర్వకల్లు సమీపంలో 30వేల ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జా కాకుండా చేశానని ఆయన చెప్పారు. విలేకరుల సమావేశంలో విద్యార్థి యువజన సంఘాల జెఏసి నాయకులు శ్రీరాములు, రాగిరి చంద్రప్ప, కోనేటి వెంకటేశ్వర్లు, రవిచంద్ర, ఎన్జీఓ నాయకులు క్రిష్టఫర్, బార్ అసోసియేషన్ నాయకులు రవిగువేరా, దాశెట్టి శ్రీనివాసులు, బాజపా నాయకులు రంగస్వామి, సూర్య పాల్గొన్నారు.

# ప్రశాంత పోలింగ్‌కు పటిష్ట ఏర్పాట్లు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహిం చేందుకు అత్యంత పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టర్ చాంబర్‌లో సాధారణ ఎన్నికలు-2024 సంబంధించి పోలింగ్‌కు ముందు చివరి 72గంటల ప్రోటోకాల్, తదితర అంశాల పై జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డితో కలిసి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ శ్రీనివాసులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్‌కు ముందు చివరి72గంటలు అత్యంత కీలకమైందని ప్రశాంతంగా పోలింగ్ నిర్వహించేందుకు పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది పూర్తి అప్రమత్తతో విధులు నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో రెండు బ్యాలెట్ యూనిట్లు అవసరమవుతున్న నేపథ్యంలో అదనపు బ్యాలెట్ యూనిట్లు తెప్పించి కమిషన్ నిర్వహించి అన్ని నియోజకవర్గాల్లోని స్ట్రాంగ్ రూముల్లో భద్రపరిచామన్నారు. ఈనెల 12వ తేదీన నియోజకవర్గ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో ఎన్నికల మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ చేయడం జరుగుతుందన్నారు. ఈనెల 13వ తేదీన ఎన్నికల పోలింగ్ రోజు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు పోలింగ్ జరుగుతుందని ,ఓటర్లను ఎలాంటి ప్రలోభాలకు గురిచేయకుండా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించామన్నారు. 1350 పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్, 335 ప్రాంతాల్లోని 403 పోలింగ్ కేంద్రాలలో మైక్రో అబ్జర్వర్లను నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఓటర్లందరికీ సచివాలయ సిబ్బంది ద్వారా స్లిప్పులు పంపిణీ చేయిస్తున్నామన్నారు. ఈవీఎంలను తరలించే వాహనాలను జీపీఎస్ ట్రాకింగ్ ద్వారా పర్యవేక్షిస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని పోలింగ్ రోజున ఓటర్లకు ఇబ్బందులు కలగకుండా షామియానాలు వేయడంతో పాటు తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ప్రథమ చికిత్స కిట్లు అందుబాటులో ఉంచుతున్నట్లు కలెక్టర్ వివరించారు. ప్రతి ప్రాంతంలో వికలాంగుల సౌకర్యార్థం వీల్‌చైర్స్ ఏర్పాటు చేశామన్నారు. ఎక్సైజ్‌కు సంబంధించి డ్రై డే ఇప్పటికే ప్రకటించామని, పోలింగ్‌కు 48గంటలు డ్రై డే ఉంటుందన్నారు. జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ ఎలాంటి హింసాత్మక సంఘటనలకు తావులేకుండా శాంతియుత వాతావరణంలో పోలింగ్ నిర్వహించేందుకు అన్ని రకాల ముందస్తు చర్యలు తీసుకుంటున్నామన్నారు. సరిహద్దుల్లోని 8 అంతర్గత చక్‌పోస్టుల ద్వారా అన్ని వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలోని నియోజకవర్గంలోని నియోజకవర్గ ఓటరు తప్ప ఇతర ప్రాంతాలకు చెందిన వారు ఉంటే బయటకు పంపించే ప్రక్రియ మొదలవుతుందన్నారు. అలాగే మ్యారేజ్ ఫంక్షన్‌హాల్, కమ్యూనిటీ హాల్, ల్యాడ్జియంగ్ లాంటి వాటిని కూడా ట్యాప్ చేయడం జరిగిందని, ఎవరు వస్తున్నారు ఏమి చేస్తున్నారు ఎలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు అనే వాటిని పరిశీలిస్తున్నామన్నారు. ఎక్కడైనా నగదు, ఇతర వస్తువులు పంపిణీ చేస్తే ఎఫ్ఐఆర్ నమోదు అవుతుందన్నారు. జిల్లాలో చాలా పకడ్బందీగా ఎన్నికల నిర్వహణ చేయడం జరుగుతుందన్నారు. రాత్రిపూట తనిఖీలను పెంచామని ర్యాండమ్‌గా తనిఖీలు జరుగుతున్నాయన్నారు. పోలింగ్ కేంద్రానికి రెండు వందల మీటర్ల దూరం బయటనే రాజకీయ పార్టీలు ఎన్నికల బూత్ పెట్టుకోవాలనుకుంటే పెట్టుకోవచ్చన్నారు. ఎన్నికల కోసం 4కంపెనీల పోలీస్ బలగాలు కూడా రావడం జరిగిందన్నారు. కేంద్ర బలగాలు కూడా రానున్నాయని స్ట్రాంగ్ రూం, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్పీ వివరించారు. ఓటర్లను ఒక పార్టీకి చెందిన సపోర్టర్లు వారి ప్రాంతం వాహనాలు తీసుకుని రావడానికి వీలులేదని అలా చేస్తే సంబంధిత వాహనాలు సీజ్ చేస్తామన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో క్యూ ఆర్‌టీంలు ఏర్పాటు చేయడంతో పాటు ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు ఎస్పీ వివరించారు.

# నేటితో ప్రచారానికి తెర

(మొదటి పేజీ తరువాయి)

నుండి బరిలో ఉన్న నేపథ్యంలో కేంద్ర హోంశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, భాజపా జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా కూడా ఆదోనిలో పర్యటించారు. కాంగ్రెస్‌పార్టీ పక్షాన ఏపిసిసి అధ్యక్షురాలు షర్మిల ఉమ్మడి జిల్లాలో పర్యటించారు. సిపిఎం, సిపిఐ జాతీయ నాయకులు కూడా ఉమ్మడి కర్నూలు జిల్లాలో పర్యటించారు. జాతీయ, రాష్ట్ర స్థాయి నేతలు ఉమ్మడి జిల్లాలో ప్రచారాన్ని హోరెత్తించారు.

సోమవారం ఉదయం 7 గంటల నుండి పోలింగ్ ప్రక్రియ ప్రారంభం కానుంది. ఉమ్మడి కర్నూలు జిల్లాలో రెండు పార్లమెంట్ నియోజకవర్గాలు, 14 అసెంబ్లీ నియోజకవర్గాలున్నాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వైకాపా, ఎన్డీఏ (తెదేపా, భాజపా, జనసేన) కూటమి మధ్యే పోటీ ఉండబోతోంది. ఇండియా కూటమి (కాంగ్రెస్‌పార్టీ, సిపిఎం, సిపిఐ) అభ్యర్థులు కూడా బరిలో ఉన్నారు. రాష్ట్ర మంత్రివర్గంలో రెండవ స్థానంలో ఉన్న బుగ్గన రాజేంద్రనాథ్ నంద్యాల జిల్లా డోన్ నియోజకవర్గం నుండి బరిలో ఉండగా, అక్కడ ఆయనకు ప్రత్యర్థిగా తెదేపా నుండి కేంద్ర రైల్వేశాఖ మాజీ సహాయ మంత్రి, మచ్చలేని నేతగా పేరొందిన కోట్ల జయ సూర్యప్రకాశ్ రెడ్డి ఉన్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలోని రెండు ఎస్సీ నియోజకవర్గాల్లోనూ (కోడుమూరు, నందికొట్కూరు) వైకాపా, తెదేపా నుండి కొత్త అభ్యర్థులు బరిలో ఉన్నారు. నందికొట్కూరులో సిట్టింగ్ ఎమ్మెల్యే ఆర్థర్ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిగా బరిలో ఉండగా, కోడుమూరులో మాజీ ఎమ్మెల్యే మురళి కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తుండడం విశేషం. కోడుమూరు, నందికొట్కూరు నియోజకవర్గాల్లో వైకాపా అభ్యర్థులిద్దరూ డాక్టర్లు కావడం విశేషం. కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గం నుండి వైకాపా అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఇంతియాజ్ ఐఏఎస్ పదవికి రాజీనామా చేసి ఎన్నికల బరిలో దిగారు.

**ఓటుకు నోటు :** శనివారం సాయంత్రం 6 గంటల నుండి ప్రచారానికి తెరవేయాల్సి ఉన్నా శుక్రవారం నుండే దాదాపుగా ప్రచారాలు ఆగిపోయాయి. ఓటుకు నోటు కార్యక్రమానికి ఆయా రాజకీయ పార్టీలు శ్రీకారం చుట్టాయి. ఇంత కాలం ఒకటైతే ఈ రెండు రోజులే ఆయా రాజకీయ పార్టీలకు కీలకమైనవనడంలో సందేహం లేదు. ఒక్కో నియోజకవర్గంలో ఒకలా డబ్బు పంపిణీ జరుగుతోంది. ఓటర్లను కొనుక్కునేందుకు వీలుగా డబ్బును నీళ్లలా ఖర్చు చేస్తున్నారు. ఓటు విలువ గ్రామీణ ప్రాంతాల్లోనూ వెయ్యి రూపాయలకు చేరుకున్నట్లు తెలుస్తోంది. పట్టణాల్లో 2,500 పైనే ఉందని అంటున్నారు. డబ్బు పంపిణీ కోసం ఆయా రాజకీయ పార్టీల అభ్యర్థులు పెద్ద ఎత్తున మానవవనరులను ఉపయోగించుకుంటున్నాయి. ప్రతి ఓటరుకు డబ్బు చేరేలా చూసుకుంటున్నారు. కనీసం 80శాతం పంపిణీ పూర్తి చేయాలన్న లక్ష్యంతో అవి పని చేస్తున్నాయి. 29వ తేదీ తర్వాత ప్రచారాన్ని హోరెత్తించిన రాజకీయ పక్షాలు డబ్బుతోనే విజయం సాధ్యమని విశ్వసిస్తున్నట్లు తెలుస్తోంది. బహిరంగంగానే వీధుల్లో డబ్బు సంచులతో పంపిణీ చేస్తున్నా అవేవీ ఎన్నికల అధికారుల దృష్టికి రాకపోవడం విశేషం. డబ్బు పంపిణీ తమ ముందే జరుగుతున్నా పోలీసులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. శుక్రవారం రాత్రి నుండి ఆదివారం రాత్రిలోగా ఉమ్మడి కర్నూలు జిల్లాలో వందల కోట్ల రూపాయలు ఓటర్లకు చేరబోతున్నాయి.

# ప్రజలందరి ఆదాయం పెంచుతా

(మొదటి పేజీ తరువాయి)

మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు వస్తాయని.. అన్ని రంగాలు అభివృద్ధిలో ముందుకు వెళతాయన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. నిస్వార్థంగా ప్రజలకు సేవ చేసే తనను గెలిపిస్తే.. సంక్షేమ పథకాలు అందించడంతోపాటు అభివృద్ధి చేస్తానన్నారు. ఐదేళ్లలో రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయిందన్నారు. చెప్పుకొదగ్గ పరిశ్ర మలు ఏవీ రాష్ట్రానికి రాలేదన్నారు. ఎల్లుండి ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

# నేడు నంద్యాలకు చంద్రబాబు రాక

(మొదటి పేజీ తరువాయి)

సభను ఏర్పాటు చేశారు. బాబు ష్యూరిటి భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా నంద్యాలలో పర్యటించిన చంద్రబాబు నాయుడును స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో సిఐడి పోలీసులు అరెస్ట్ చేసిన విషయం పాఠకులకు విధితమే. చంద్రబాబు అరెస్ట్‌తో నంద్యాల పేరు జాతీయ స్థాయిలో పతాక శీర్షికన ప్రచారంలోకి వచ్చిన విషయం తెలిసిందే. అధికార ప్రతిపక్షాలకు సార్వత్రిక ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా మారిన నేపథ్యంలో తనను అరెస్ట్ చేసిన నంద్యాలకు చంద్రబాబు రావడం ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రచారం చివరిరోజు చంద్రబాబు ప్రసంగంపై రాజకీయ విశ్లేషకులు సర్వత్రా ఆసక్తిని కనబరుస్తున్నారు.

# రిసెప్షన్ సెంటర్‌లో పకడ్బందీ ఏర్పాట్లు చేయండి

(మొదటి పేజీ తరువాయి)

పార్కింగ్ ప్రదేశాలను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యుత్ అంతరాయం లేకుండా ప్రతి బ్లాక్‌కు పవర్ బ్యాక్ అప్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. రిసెప్షన్ సెంటర్ల వద్ద ఏర్పాటు చేసిన తాత్కలిక ఫుడ్ కోర్టును తొలగించి చివరిన ఏర్పాటు చేయాలన్నారు. పార్కింగ్ ప్రదేశం ఉనంచి సిబ్బంది సులభంగా వచ్చేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్, అధికారులు శివ్‌నారాయణ్‌శర్మ, చల్లా కళ్యాణి, శేఖర్‌రెడ్డి, నాగరాజు, ఉమాపతి, డీటీసీ శ్రీధర్, అమర్నాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

# పోలీసు అధికారిపై టీడీపీ అభ్యర్థి మానవత్వం

**– వైసీపీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని మధ్యవర్తితో మందలింపు**

**– ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేస్తే భవిష్యత్తు ఉండదని చురకలు**

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** నంద్యాల జిల్లా కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారి పట్ల టీడీపీ అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ మానవత్వం ప్రదర్శించారు. ఎన్నికల ప్రక్రియ మొదలైన తర్వాత సదరు పోలీసు అధికారి అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ప్రధానంగా పోస్టల్ బ్యాలెట్ అంశంలో తన సహచర అధికారులను, క్రింది స్థాయి ద్వితీయ, తృతీయ స్థాయి ఉద్యోగులను ప్రలోబ పెట్టారన్న ఆరోపణలు లేకపోలేదు. తాజాగా ఎన్నికల కమిషన్ సంచలన నిర్ణయంతో సార్వత్రిక ఎన్నికల పోలింగ్‌కు కొద్ది రోజులు ముందరే ఎన్నికల విధులు నిర్వహించే ఉద్యోగులకు ఓటు వేసే అవకాశాన్ని కల్పించిన విషయం పాఠకులకు విధితమే. గతంలో ఎన్నికల విధులను నిర్వహించే ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ అందజేసేవారు. ఎన్నికల విధులు నిర్వహించే ఉద్యోగులు తమ ఓటును వేసి నిర్దేశించిన ప్రభుత్వ కార్యాలయాల్లో పెట్టె పోలింగ్ బాక్స్‌ల్లో వేసేవారు. ఈసారి కొత్త ఒరవడికి ఎన్నికల అధికారులు శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలో పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ సమయంలో సదరు పోలీసు అధికారి ఓటర్లను ప్రభావితం చేశారన్న ఆరోపణలు రావడంతో నంద్యాల టీడీపీ అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ ఒక మధ్యవర్తి ద్వారా సదరు పోలీసు అధికారిని మందలించినట్లు తెలుస్తోంది. ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేస్తే భవిష్యత్తు ఉండదని చురకలు అంటించినట్లు తెలుస్తోంది. ఒకసారి ఎన్నికల అధికారులు ఆరోపణలు వచ్చిన అధికారులను తప్పిస్తే భవిష్యత్తులో జరిగే ఎన్నికల ప్రక్రియకు సదరు అధికారులను ప్రక్కన పెడతారు. ఇదే విషయాన్ని సదరు పోలీసు అధికారికి మధ్యవర్తి ఫరూక్ తరుపున వివరించినట్లు తెలుస్తోంది.

# వైభవంగా శ్రీబసవేశ్వరుని 893వ జయంతి వేడుకలు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్** :వీరశైవుల ఆరాధ్యుడు శివభక్తులు శ్రీబసవేశ్వరుని జయంతి, ఆది మజ్జగద్గురు ఏకోరామారాధ్య జయంతి పురస్కరించుకుని పట్టణంలోని శ్రీబసవేశ్వరస్వామి ఆలయం, శ్రీవీరభద్ర స్వామి ఆలయాల్లో స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీబసవేశ్వరస్వామి ఆలయంలో వీరశైవ సంక్షేమ సమాజం ఆధ్వర్యంలో వేద పండితులు శశిభూషణ సిద్దాంతి ఆచార్యత్వంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు ఏర్పాటు చేశారు. అలాగే శ్రీవీరభద్రస్వామి ఆలయంలో ఆది మజ్జగద్గురు రేణుకాచార్యుల జయంతి పురస్కరించుకుని స్వామి చిత్రపటాలను ఆలయ అర్చకులు సాంబయ్య ఆచార్యత్వంలో ప్రత్యేక పూజలు నిర్వహించి చిత్రపటాలను ఆవిష్కరించారు. అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు.


శ్రీబసవేశ్వరస్వామి జయంతి ఉత్సవాలలో పాల్గొన్న భక్తులు

ఈసందర్భంగా శశిభూషణ సిద్దాంతి మాట్లాడుతూ శ్రీబసవేశ్వర స్వామి వీరశైవులను ఉద్ధరించారని చిన్నప్పటి నుంచి కులమత బేధం లేకుండా శివయ్యను అర్చించవచ్చని హితబోధ చేశారన్నారు.

## ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించుకోండి : ఎస్ఐ

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్:** ఈనెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికలలో ఎలాంటి గొడవలకు తావులేకుండా ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ఎస్ఐ హరి ప్రసాద్ తెలిపారు. శుక్రవారం స్థానిక పోలీసు స్టేషన్ ఆవరణంలో అన్ని రాజకీయ పార్టీ నాయకులకు నోటీసులు అందించారు. ఈ సందర్భంగా ఎస్ఐ హరి ప్రసాద్ మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ప్రతి గ్రామంలో ఎన్నికలు జరుగుతున్న పోలింగ్ బూత్‌ల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. ప్రజలు, నాయకులు గుంపులు గుంపులుగా ఉండరాదన్నారు. పోలింగ్ బూత్‌కు వంద మీటర్ల దూరంలో ఉండాలన్నారు. ఎన్నికల్లో ఓటర్లకు వస్తు రూపంలో కాని, డబ్బుల రూపంలో కాని, మద్యం పంచడం వంటి ప్రలోభాలకు గురిచేస్తే చర్యలు తప్పవన్నారు. ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని కోరారు. అన్ని రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పివి రావు ఆశయాలను కొనసాగిస్తాం

**నందికొట్కూరు, మేజర్‌న్యూస్ :** పివి రావు ఆశయాలను కొనసాగిస్తామని నందికోట్కూరు మాల మహానాడు అధ్యక్షులు పబ్బతి శివప్రసాద్ అన్నారు. శుక్రవారం స్థానిక మాలమహానాడు కార్యాలయంలో అధ్యక్షులు పబ్బతి శివ ప్రసాద్ ఆధ్వర్యంలో పివి రావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేక జీవో ద్వారా ఎస్సీలను ఏబీసీడీలుగా వర్గీకరణ చేసి అన్నదమ్ములు ఉన్న వారిని విడిదీశారని దుయ్యబట్టారు. వర్గీకరణ వల్ల మాలలకు జరుగుతున్న అన్యాయంపై ప్రశ్నించినందుకు ఆయనపై కక్ష సాధింపు చేపట్టారని పేర్కొన్నారు. ఈ సందర్భంలోనే ఆయన తన ఉద్యోగాన్ని త్యజించి మాల మహానాడును స్థాపించారని గుర్తు చేశారు. మాలమహానాడును స్థాపించి అనతికాలంలోనే అన్ని ప్రాంతాలను విస్తరించి అంతటా ఉద్యమాలు చేస్తారని గుర్తు చేశారు. వర్గీకరణపై 2001లో సుప్రీం కోర్టును మాల మహానాడు ఆశ్రయించింది. దీనిని విచారణ చేపట్టిన ధర్మాసనం 2004లో తీర్పును వెలువరిస్తూ ఎస్సీ ఉప కులాల వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని తప్పు పట్టిందని అన్నారు. దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఎస్సీ వర్గీకరణ కోసం అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రానికి పంపారని, దీనిని అడ్డుకునే క్రమంలోనే తీవ్ర ఒత్తిడికి లోనై గుండెపోటుతో మరణించారని అన్నారు. రెండు రాష్ట్రాల్లో దళితుల ఐక్యతను కోరుకునే వారందరికి ఆయన ఆదర్శమని అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు నల్లమల్ల పుల్లన్న, మధు, పట్టణ ఉపాధ్యక్షులు చెరుకు అజయ్, విల్సన్ ఫ్రాన్సిస్ తదితరులు పాల్గొన్నారు.

यूनियन बैंक Union Bank of India

**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
కోయిలకుంట్ల శాఖ (08051)
1/74, రంగరాజు పేట, కోయిలకుంట్ల

సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)కు నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఇంతకు ముందరి ఆంధ్రా బ్యాంక్, ఇప్పటి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు తనఖా పెట్టబడిన / ఛార్జ్ చేయబడిన దిగువ వివరించిన స్థిరాస్తి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిచే సంభావిత (కన్‌స్ట్రక్టివ్) స్వాధీనం చేసుకోబడినదని, దిగువ తెలిపిన రుణగ్రహీత(లు), కో-ఆబ్లిగెంట్స్ మరియు హామీదారు(ల) (పట్టికలో వివరాలు పేర్కొనబడినవి) నుండి ఇంతకు ముందరి ఆంధ్రా బ్యాంక్, ఇప్పటి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెల్లించ వలసిన బకాయి (పట్టికలో తెలియజేయ బడింది) మొత్తం రాబట్టుకునుటకు సదరు ఆస్తి "ఎక్కడ ఎలా ఉన్నది", "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అదే" ప్రాతిపదికన 29-05-2024 న సమయం 15.00 గంటల నుండి 16.00 గంటల మధ్య విక్రయించబడునని ప్రజలకు సాధారణంగా మరియు రుణగ్రహీత(లు), కో-ఆబ్లిగెంట్స్ & హామీదారు(ల) (పట్టికలో వివరాలు ఇవ్వబడినవి)కు ముఖ్యంగా ఇందుమూలంగా నోటీసుఇవ్వడమైనది. రిజర్వు ధర, బయానా దిగువ తెలిపిన విధంగా ఉంటాయి.

ఖాతా పేరు, రుణగ్రహీత/లు, హామీదారు/లు, మొదలగు వారి పేర్లు :
1(ఏ). శ్రీ కానాల మద్దిలేటి రెడ్డి (దరఖాస్తుదారు) తండ్రి పేరు: కానాల పెద్ద పుల్లా రెడ్డి, ఇంటి నెం. 3-57-1, అల్లూరు గ్రామం, ఉయ్యాలవాడ మండలం, నంద్యాల జిల్లా - 518155.
1(బి). శ్రీ కానాల పెద్ద పుల్లా రెడ్డి (సహ-దరఖాస్తుదారు) తండ్రి పేరు: కె తిమ్మా రెడ్డి, ఇంటి నెం. 3-57-1, అల్లూరు గ్రామం, ఉయ్యాలవాడ మండలం, నంద్యాల జిల్లా - 518155 వారికి

నిర్మాణాత్మక(కన్‌స్ట్రక్టివ్) స్వాధీనతలో ఉన్న ఆస్తి
ఆస్తి: ఉయ్యాలవాడ మండలం అల్లూర (గ్రామం & పోస్ట్), సర్వే నెం.215 పైకి, డి.నెం. 3-57-1 వద్ద 358.88 చ.గజాల విస్తీర్ణపు నివాస భూమి మరియు భవనం యావత్తు. దీని హద్దులు : తూర్పు: అక్కల మాధవరెడ్డి & చిన్న క్రిష్ణారెడ్డి ఆస్తి, పడమర: రస్తా, ఉత్తరం: రస్తా, దక్షిణం: రస్తా.

రిజర్వు ధర: రూ. 13,05,000/- (రూపాయలు పదమూడు లక్షల అయిదు వేలు మాత్రమే).
దరావతు: రూ. 1,30,500/- బిడ్ పెంపుదల : రూ. 20,000/-
IFSC CODE: UBIN0808059 A/c No. 080511980050000

రుణ బకాయి మొత్తం: 2,77,222.92 (రెండు లక్షల డెబ్బయి ఏడు వేల రెండు వందల ఇరవై రెండు రూపాయల తొంభై రెండు పైసలు) మరియు తదుపరి వడ్డీ.

దరావతు దాఖలుకు చివరి తేదీ : 28-05-2024 సాయంత్రం 5.00 గంటల వరకు.

ఇ-వేలం తేదీ మరియు సమయం: 29-05-2024న సాయంత్రం 15.00 గంటల నుండి 16.00 గంటల మధ్య, వేలం యొక్క చివరి 10 నిమిషాలలో బిడ్ వేయబడినచో వేలం యొక్క ముగింపు సమయం ప్రతిసారి 10 నిమిషాలు పొడిగించబడును.

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం www.unionbankofindia.co.in మరియు ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్ www.mstcecommerce.comలో ఉన్న లింకును చూడగలరు.
తేదీ: 08-05-2024, ప్రదేశం: కర్నూలు. అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా


అవగాహన కల్పిస్తున్న దృశ్యం

## పోలింగ్‌ను నిశితంగా పరిశీలించాలి

### - ఎన్నికల జనరల్ అబ్జర్వర్ జాఫర్

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** మైక్రోఅబ్జర్వులు పోలింగ్‌కు సంబంధించిన ప్రతి అంశంపై స్పష్టమైన అవగాహన ఏర్పరచుకోవాలని, అప్పుడే పోలింగ్ ప్రక్రియను నిశితంగా పరిశీలిస్తారని ఎన్నికల జనరల్ అబ్జర్వర్ జాఫర్ అన్నారు. శుక్రవారం నగరంలోని పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో మైక్రో అబ్జర్వర్లకు 2వ విడత శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కింది స్థాయి అధికారుల నుంచి పై స్థాయి అధికారుల వరకు అందరూ వారికి కేటాయించిన విధులను బాధ్యతయుతంగా నిర్వర్తిస్తేనే ఎన్నికలను ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించడానికి వీలు ఉంటుందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ జి.సృజన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మైక్రోఅబ్జర్వర్లు పాల్గొన్నారు.

## ప్రతి మహిళకు ఆడబిడ్డ నిధి కింద

# నెలకు రూ.1500


కరపత్రాలు పంపిణీ చేస్తున్న క్షీరారెడ్డి

**బనగానపల్లె, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ఆడబిడ్డ నిధి కింద ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు అందించడం జరుగుతుందని బీసీ క్షీరారెడ్డి మాధవీలు తెలిపారు. ప్రజాగళం కార్యక్రమంలో భాగంగా వెంకటాపురం గ్రామంలో వారు పర్యటించారు. బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డికి మద్దతుగా వారు గ్రామంలో ప్రతి ఇంటికి తిరిగి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. అంతేకాక తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే చంద్రబాబునాయుడు అందించే సూపర్ సిక్స్ పథకాలను తెలిపే కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ నెల 23న జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి బీసీ జనార్ధన్ రెడ్డిని గెలిపించాలని కోరారు.

## తెలంగాణా మద్యం స్వాధీనం

**నంద్యాల క్రైం, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణ శివారులోని చాపిరేవుల టోల్‌ప్లాజా సమీపంలో సెబ్ శాఖ నిర్వహించిన తనిఖీల్లో తెలంగాణా మద్యాన్ని స్వాధీనం చేసుకుని ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్‌స్పెక్టర్ విశ్వనాథరెడ్డి తెలిపారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ రామ్మోహన్‌రెడ్డి పర్యవేక్షణలో శుక్రవారం తనిఖీలు నిర్వహిస్తుండగా కడప జిల్లా మైదుకూరుకు చెందిన సునీల్, సుభాష్‌లు తెలంగాణా నుంచి 96 క్వార్టర్లు, 90ఎంఎల్ సీసాలు తీసుకుని వెళుతూ పట్టుబట్టారు. ఇద్దరిని అరెస్టు చేసి మద్యం స్వాధీనం చేసుకున్నట్లు ఇన్‌స్పెక్టర్ విశ్వనాథరెడ్డి తెలిపారు.

## ఘనంగా విశ్వగురు బసవ జయంతి వేడుకలు

**హొళగుంద,మేజర్‌న్యూస్ :** హొళగుంద మండలంలోని విశ్వగురు బసవ జయంతి వేడుకలను శుక్రవారం వీరశైవ లింగాయితిలు ఘనంగా నిర్వహించారు.మండల పరిధిలోని ఎల్లార్తి గ్రామంలో బసవ జయంతి సందర్భంగా బసవేశ్వర చిత్రపటాన్ని ఎద్దుల బండిలో పెట్టి మహిళల ద్వారా కళసల ప్రదర్శన,యువత డ్రమ్స్‌కొట్టుకుంటు,నందికోలును ఆడిస్తూ గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు.ఆదేవిధంగానెరణికి,హొళగుంద గ్రామంలో ఎద్దులబండి,ఎద్దుల ప్రదర్సన కార్యాక్రమం భారీగా చేశారు.బసవ జయంతి కార్యాక్రమం కన్నుల పండువగా జరిగాయి.కార్యాక్రమంలో భక్తులు అదిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చంద్రబాబును విమర్శించే అర్హత జగన్‌కు లేదు

### - కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి


మాట్లాడుతున్న పాలకుర్తి తిక్కారెడ్డి

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి**: చంద్రబాను ను విమర్శించే అర్హత జగన్‌కు లేదని కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు. శుక్రవారం నగరంలోని జిల్లా టీడీపీ కార్యాలయంలో కర్నూలు ఎంపీ సంజీవకుమార్, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకెపోగు ప్రభాకర్‌లతో కలిసి విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఎన్నికల్లో వైసీపీ ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే ఈ ఐదేళ్లలో జిల్లాకు చేసిన మేలు శూన్యమన్నారు. తాము చేసిన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి చంద్రబాబుపై నిందలు వేయడం తగదన్నారు. దళిత ద్రోహి జగన్ అన్నారు. టీడీపీ ప్రభుత్వంలో ఉన్న ప్రతి పథకాన్ని రద్దు చేశారని ఆరోపించారు. జగన్ మేనమామ కాదని, కంసమామ అన్నారు. ఈ ఎన్నికల్లో వైసీపీకి ఓటమి తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ముంతాజ్, సంజీవలక్ష్మి, లలితకుమారి, విజయ్, ఎల్లప్ప, సత్రం రామక్రిష్ణుడు, హనుమంతరావుచౌదరి, కుంపటి క్రిష్ణ పాల్గొన్నారు.

## వైఎస్సార్సీపీ పార్టీని మళ్లీ గెలిపించుకుందాం


గువ్వలకుంట్లలో ప్రచారం చేస్తున్న జడ్‌పీటీసీ సుధాకర్ రెడ్డి

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్:** మే 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి వైఎస్సార్ పార్టీనే మళ్లీ గెలిపించుకుందామని జడ్‌పీటీసీ సుధాకర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని అన్ని గ్రామాల్లో వైఎస్సార్ పార్టీ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. జగన్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్షేమ పథకాలు మళ్లీ కొనసాగాలంటే వైఎస్సార్ పార్టీని గెలిపించుకోవాలన్నారు. వైఎస్సార్ పార్టీతోనే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రతి ఒక్కరు ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీలో చేరిన గుట్టపాడు ఉపసర్పంచ్ మహబూబ్‌బాష



**కల్లూరు, మేజర్‌న్యూస్:** కల్లూరు మండల పరిధిలోని గుట్టపాడు గ్రామానికి టీడీపీ ఉపసర్పంచ్ మహబూబ్‌బాష శుక్రవారం వైసీపీలో చేరారు. పాణ్యం నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కాటసాని రాంభూపాల్‌రెడ్డి నివాసంలో ఆయన సమక్షంలో వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా మహబూబ్‌బాష మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వలంఓ తనకు, తన కుటుంబానికి అన్యాయం జరిగిందన్నారు. పార్టీని నమ్ముకున్న తనకు ఎటువంటి న్యాయం చేయలేదన్నారు. వైసీపీ ప్రభుత్వం తనకు అండగా నిలిచిందన్నారు. అందుకోసమే వైసీపీలో చేరినట్లు తెలిపారు. ముస్లిం సోదరులు అందరూ టీడీపీ, బీజేపీ వ్యతిరేక ఓటును వైసీపీకి వేసి వేయించి పార్టీ గెలుపుకు కృషి చేస్తామన్నారు.

## శక్తి సదన్ సందర్శన


రికార్డులను పరిశీలిస్తున్న దృశ్యం

**కల్లూరు, మేజర్‌న్యూస్:** నగరంలోని శక్తి సదన్‌ను శుక్రవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలావెంకట శేషాద్రి సందర్శించారు. ఆయన కార్యాలయానికి సంబంధించిన రిజిస్టర్‌లను పరిశీలించారు. అక్కడి సౌకర్యాలు, మౌలిక సదుపాయాలు, పరిశుభ్రతను పరిశీలించి వారు ఎదుర్కొంటున్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

సూర్య

శనివారం | 11 మే 2024

# ఆంధ్రప్రదేశ్‌కు మళ్లీ సీఎం మన జగనన్నే

- వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి
- సీమలో వర్షాలు కురిసి జగనన్నకు స్వాగతం పలికాయి
- చంద్రబాబు, కరువు రెండు కవల పిల్లలు
- చిప్పగిరిలో విరుపాక్షికి ఘన స్వాగతం పలికిన నాయకులు


ప్రచారంలో యువతతో వైసిపి నాయకులు

**ఆలూరు, చిప్పగిరి, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మళ్లీ ముఖ్యమంత్రి గా మన జగనన్న అవుతారని రాయలసీమలో వర్షాలు కురిసి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి స్వాగతం పలికాయని ఆలూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుసినే విరుపాక్షి అన్నారు. శుక్రవారం ఆలూరు నియోజకవర్గంలోని చిప్పగిరి,హాలహర్వి మండలాలలో వారు వైకుంఠం మల్లికార్జున, మండల కన్వీనర్ మారయ్య లతో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ప్రకృతి ఊహించిందని అందుకే సీమలో వర్షాలు కురిశాయని అన్నారు. చంద్రబాబు కరువు కవల పిల్లలు అని అందుకే తెదేపా అధికారంలో ఉన్నప్పుడు వర్షాలు రాక రైతులు అల్లాడిపోయారని అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో గ్రామ సీమల రూపు రేఖలు మార్చిన ఘన చరిత్ర వైసిపి ప్రభుత్వ సొంతమన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా గ్రామ సచివాలయ వ్యవస్థను రూపొందించి వివిధ రకాల ప్రభుత్వ సేవలను ఇంటి వద్దకే తీసుకువచ్చామన్నారు. ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడమే కాకుండా చెప్పని పనులను కూడా చేసి చూపిస్తాము అన్నారు. ఈ నెల 13వ తేదీ జరిగే పోలింగ్ లో మీరందరూ పాల్గొని రెండు సార్లు బటన్ నొక్కి ఎమ్మెల్యే అభ్యర్థిగా విరుపాక్షిని,ఎంపీ అభ్యర్థిగా రామయ్యని గెలిపించాలని వైకుంఠం మల్లికార్జున కోరారు. మీరు రెండుసార్లు బటన్ నొక్కితే జగనన్న మీకోసం 200 సార్లు బటన్ నొక్కుతా డన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా చిప్పగిరిలో విరుపాక్షి కి వైసిపి నాయకులు,కార్యకర్తలు పూలవర్షం కురిపించి స్వాగతం పలికారు. చంద్రబాబు మేనిఫెస్టో మోసం కుట్ర ఆచరణ సాధ్యం కానీ హామీలు ఇచ్చి అధికారం చేపట్టాలని చూస్తున్నారని వైసిపి ప్రభుత్వం సంక్షేమ పథకాలు చేసిన అభివృద్ధి, మంచి జరిగింటేనే మీరు నన్ను ఆశీర్వదించండి అన్న జగనన్న దమ్ము,ధైర్యం చూసి ఓటెయ్యండి అనిఅన్నారు. ప్రచార కార్యక్రమంలో గుంతకల్లు కు చెందిన కొందరు వ్యక్తులు కత్తులు వాహనంలో పెట్టుకొని ఉండడంతో వారిపై అనుమానంతో పోలీసులు కు అప్ప చెప్పారు. విరుపాక్షి పై దాడికి వచ్చారేమో అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు నాగప్ప, ఓబులేసు, లోకనాథ్, రామాంజనేయులు, వెంకటేష్, శ్రీరాములు, చంద్రశేఖర్, పెద్దయ్య, సురేష్ రెడ్డి, సచివాలయ కన్వీనర్లు, బూత్ కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.


చిప్పగిరిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి

## కాంగ్రెస్‌ను ఆదరించి ఆశీర్వదించండి

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** వచ్చే ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌ను ఆదర్శించి అభ్యర్థించాలని కర్నూలు పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి లక్కీటు రాంపుల్లయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం నగరంలోని 18వవార్డు జోహరాపురంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఆదరించాలని కోరారు.


ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న లక్కీటు రాంపులయ్యయాదవ్

## జగన్ ప్రభుత్వంతోనే సుపరిపాలన సాధ్యం

★ అభ్యర్థి విరుపాక్షి సమక్షంలో వైసీపీలోకి చేరిన 200 కుటుంబాలు


విరుపాక్షి సమీక్షంలో వైసీపీలోకి చేరుతున్న నాయకులు

**హొళగుంద, మేజర్‌న్యూస్ :** జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రం సుపరిపాలన సాధ్యం అవుతుందని ఆలూరు వైసీపీ అభ్యర్థి బుసినే విరుపాక్షి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని హెబ్బటం గ్రామానికి చెందిన 200 కుటుంబాలు ఎంపిటిసి సభ్యుడు ఉరుకుందప్ప ఆధ్వర్యంలో అభ్యర్థి విరుపాక్షి సమీక్షంలో టీడీపీని వీడి వైసీపీలోకి చేరారు. పార్టీలో చేరిన వారు సూగురు చిన్న నాగేశ్,నెంబె నరసింహస్వామి, బోయ లక్ష్మయ్య, తాలూరు శేషన్న, పంపన్న, మహదేవప్ప, ఉసేనప్ప, చాకలి చిన్న రామాంజినేయులు, ముక్కర నరసప్ప, బేగారి యంకప్ప, మాల లక్ష్మన్న, ప్రభాకర్‌రెడ్డి, దిడ్డి ఈరప్ప తదితరులు ఉన్నారు. గ్రామంలో వైసీపీకి అత్యధికంగా మెజార్టీని తీసుకొస్తామని గ్రామ నాయకులు తెలిపారు. ఈ కార్యాక్రమంలో వైసీపీ నాయకులు గ్రామ ఉపసర్పంచ్ సవారప్ప, కురవ గోఫాల్, బి.మల్లికార్జున, భాస్కర్‌రెడ్డి, శేక్షావలి, శేఖర్, శీను, రంగస్వామి పాల్గోన్నారు.

## చంద్రబాబు గెలుపుతో రాష్ట్ర ప్రజల భవిష్యత్తు బంగారం

### వీరభద్ర గౌడ్ గెలుపు కోసం కుటుంబసభ్యులు ప్రచారం


ప్రచారంలో టీడీపీ అభ్యర్థి వీరభద్రగౌడ్, జనసేన నాయకులు వెంకప్ప

**ఆలూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో చంద్రబాబు గెలుపుతోనే ప్రజల భవిష్యత్తు బంగారం అవుతుందని ఆలూరు తెదేపా అభ్యర్థి వీరభద్ర గౌడ్ అన్నారు. శుక్రవారం ఆలూరు,దేవనకొండ మండలాల్లో వారు జనసేన నాయకులు వెంకప్ప తో కలసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు రాష్ట్ర ప్రజల కోసం సూపర్ సిక్స్ పథకాలను ప్రవేశ పెట్టారని ఏడాదికి మూడు గ్యాస్ సిలెండర్ లు దీపం పథకం కింద ఉచితంగా అందిస్తామని 20 లక్షల ఉద్యోగాలు, మెగా డీఎస్సీ, మహిళలకు ఉచిత ప్రయాణం ఏర్పాటు, రైతులకు ఏడాదికి 20వేలు,విద్యకు,అమ్మకు దీవెన తో ఎంతమంది బిడ్డలు ఉంటే వారికి 17 వేలు అందజేత, ఈబిసి కార్పొరేషన్, కాపు నేస్తం తో పాటు పలు పథకాలు అందిస్తామని జగన్ వస్తే మీ భూములు మాయమవుతాయన్నారు. కావున వచ్చేఎన్నికల్లో ఎంపీ,ఎమ్మెల్యే అభ్యర్థులకు రెండు ఓట్లు వేయాలని వారు కోరారు. అలాగే వీరభద్ర గౌడ్ భార్య పరిమళ,కూతురు డాక్టర్ ఐశ్వర్య లు ఆలూరు పట్టణంలో ఇంటింట తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. భర్త గెలుపుకోసం వారు విస్తృత ప్రచారం నిర్వహించారు. తమ నాన్నకు మద్దతు పలకాలని సైకిల్ కు ఓటెయ్యాలని వారు కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## జగన్‌తోనే జనరంజక పాలన

– వైసీపీ అసెంబ్లీ అభ్యర్థి శ్రీదేవమ్మ కోడలు రమ్యారెడ్డి



**తుగ్గలి, మేజర్ న్యూస్:** సీం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ఇంటింటికి సంక్షేమ పథకాలు అందాయని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కంగాటి శ్రీదేవమ్మ కోడలు రమ్యరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని రాతన, చెన్నంపల్లి గ్రామాల్లో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజలతో ఆమె మాట్లాడుతూ సంక్షేమ సారధి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అని మరోసారి ముఖ్యమంత్రి అవ్వడానికి ప్రజలందరూ ఆశీర్వదించాలని అన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. సంక్షేమ పథకాలతోపాటు అభివృద్ధి కార్యక్రమాలను కూడా చేపట్టడం జరిగిందని వివరించారు. ముఖ్యంగా విద్య, వైద్యం, అభివృద్ధి కోసం నాడు, నేడు కార్యక్రమం కింద అనేక అభివృద్ధి పనులను పాఠశాలల్లో, ఆసుపత్రుల్లో చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో జన్మభూమి కమిటీలతో జరిగిన అవినీతి, అక్రమాలు, ప్రస్తుత వాలంటరీ వ్యవస్థతో పేదలకు అందుతున్న సంక్షేమ పథకాలపై ఆలోచించి 13వతేదీ జరుగుతున్న ఎన్నికలలో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై బటన్ వత్తాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఆర్‌వి.మోహన్‌రెడ్డి, ఉమామహేశ్వరరెడ్డి, చాంద్‌బాషు, రంగనాథ్‌రెడ్డి, తిమ్మారెడ్డి, జనార్ధన్‌రెడ్డి, వడ్డే వెంకటరాముడు, హుసేన్‌పీరా, సుంకన్న, రంజాన్, సుభాన్ పాల్గొన్నారు.

## ‘బీవీ’వైపే ఎమ్మిగనూరు ప్రజల చూపు

- ప్రజల దృష్టిని ఆకర్షిస్తున్న టిడిపి మేనిఫెస్టో
- ఎన్నికల ప్రచారాల్లో అన్నీతానై నడిపిస్తున్న మాజీ ఎమ్మెల్యే బీవీ
- అమాంతం పెరిగిన బీవీ జయనాగేశ్వరరెడ్డి గ్రాఫ్
- ‘బీవీ ఒంటరి కాదు.. ఎమ్మిగనూరు ప్రతి ఇల్లు, ప్రతి గడపా బీవీ బంధువే’ అంటూ సోషల్ మీడియాలలో పోస్టులు


అభ్యర్థి బీవీ జయనాగేశ్వరరెడ్డి

**ఎమ్మిగనూరుటౌన్, మేజర్ న్యూస్:** 2019 సార్వత్రిక ఎన్నికల్లో డాక్టర్ బీవీ జయనాగేశ్వరరెడ్డి ఎమ్మెల్యేగా ఓటమి చెందినప్పటి నుంచి ఇప్పటివరకూ ఎమ్మిగనూరులోనే మకాం వేశారు. నిరంతరం ఎమ్మిగనూరు నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ పార్టీ క్యాడర్ కు అండగా నిలబడ్డారు. అంతేకాదు ప్రసంగాలలో జయనాగేశ్వరరెడ్డి వాగ్ధాటి, అతని చాతుర్యం, చురుకుతనంతో ఎమ్మిగనూరులో అధికార పార్టీ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ ప్రజల మద్ధతును పొందారు. ఎమ్మిగనూరులో జయనాగేశ్వరరెడ్డి టిడిపి పార్టీ కార్యక్రమాలను ఎంతో చురుగ్గా నిర్వహిస్తూ టిడిపి అధినేత చంద్రబాబు దృష్టిలో పడ్డారు. వీటన్నిటినీ పరిగణలోకి తీసుకున్న చంద్రబాబు ఎమ్మిగనూరు టికెట్టును బీవీకి కేటాయించడంతోనే ఆయన విజయం దాదాపు ఖరారు అయ్యినట్లయ్యిందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఎమ్మిగనూరు ప్రాంత ప్రజల ఆరాధ్య నాయకుడు దివంగత మాజీ మంత్రి బీవీ మోహన్ రెడ్డి గతంలో ఉమ్మడి నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేసి రాష్ట్ర స్థాయిలో ఎమ్మిగనూరుకు ఎంతో గుర్తింపును తెచ్చి ఈ ప్రాంత ప్రజల అభిమానాన్ని చూరగొన్నారు. అప్పటినుంచి ఆయన తనయుడు బీవీ జయనాగేశ్వరరెడ్డిపైనా ఎమ్మిగనూరు ప్రజలు అదే ఆప్యాయత, అదే అభిమానాన్ని చూపెడుతున్నారు. బీవీ జయనాగేశ్వరరెడ్డికి బంధుగణం, అన్నదమ్ములులాంటి వారు ఎవ్వరూ లేరు. అయితే ఇటు పార్టీ క్యాడర్ ను కాపాడుకుంటూ అటు పార్టీ కార్యక్రమాల నుంచి ఎన్నికల ప్రచార నిర్వహణల దాకా బీవీనే.. అన్నీ తానై నడిపిస్తున్న తీరు పట్ల తెలుగు తమ్ముళ్లు మంత్ర ముగ్ధులవుతున్నారు. బీవీకు బంధువులు ఎవ్వరూ లేకపోవకచ్చు అ సంఖ్యాక టిడిపి కార్యకర్తలు, వేలాది మంది ఎమ్మిగనూరు ప్రాంత ప్రజలే తమ అభిమాన నాయకుడు బీవీ జయనాగేశ్వరరెడ్డికి నిజమైన బంధువులని ఆయనకు పార్టీ క్యాడర్ అండగా నిలబడుతున్నారు. ‘బీవీ ఒంటరి కాదు.. ఎమ్మిగనూరు ప్రతి ఇల్లు, ప్రతి గడపా బీవీ బంధువే’ అంటూ సోషల్ మీడియాలలో రకరకాల పోస్టులు పెడుతూ హల్చల్ చేస్తున్నారు. ఇదిలా ఉంచితే.. ఎమ్మిగనూరు టికెట్ పై క్లారిటీ వచ్చినప్పటి నుంచి బీవీ జయనాగేశ్వరరెడ్డికి కంటిమీద కునుకులేకుండా సింగిల్ గానే ప్రచార రణరంగంలోకి దిగారు. తన నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తూ.. ఈసారి టీడీపీ–బీజేపీ–జనసేన కూటమి అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకత గురించి వివరిస్తూ బీవీ ముందుకు కొనసాగుతున్నారు. అందరూ సమిష్టిగా కృషిచేసి కూటమిని గెలిపించి మళ్లీ చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రిగా చేస్తేనే రాష్ట్ర భవిష్యత్తు బాగుంటుందని.. జగన్ ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో విధ్వంసం, అంతా అవినీతి మయమేనని ఆరోపిస్తున్నారు. చంద్రబాబు ప్రకటించిన టిడిపి మేనిఫెస్టో ద్వారా ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా ఏడాదికి రూ 15 వేల చొప్పున, వారి చదువు కోసం అందిస్తారని చెబుతున్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, 18 నుంచి 59 సంవత్సరాలలోపు ఉన్న వారికి నెలకు రూ.1500 అంతేకాకుండా నిరుద్యోగ యువతకు ఉద్యోగం వచ్చే వరకు నెలకు రూ.3 వేలు అందిస్తే రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుంది అనే ఆలోచనతో చంద్రబాబు మహాశక్తి పథకాలు ప్రకటించారు అంటూ బీవీ ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగుతున్నారు. నవరత్నాల పేరుతో జగన్ అందర్నీ దగా చేసాడని, మైనార్టీలకు, దళిత, గిరిజనులకు ఎటువంటి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకుండా చేశారని విమర్శిస్తున్నారు. తనను ఎమ్మిగనూరు ఎమ్మెల్యేగా గెలిపిస్తే.. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే చేనేతల అభివృద్ధి కోసం టెక్స్ టైల్ పార్క్ పరిశ్రమ, నేతన్నలకు మగ్గం షెడ్లు ఏర్పాటు.. పశ్చిమ ప్రాంత రైతుల సాగునీటి కోసం ఆర్డీఎస్ ప్రాజెక్టు నిర్మాణం, పట్టణ ప్రజలకు మూడుపూటలా త్రాగునీటి వసతి, కర్నూలు టు మంత్రాలయం వయా ఎమ్మిగనూరుకు రైల్వే లైన్ తీసుకొచ్చేందుకు కృషి చేస్తామని బీవీ ప్రజలకు హామీ ఇస్తున్నారు. ఎమ్మిగనూరును అభివృద్ధి చేసి పేద ప్రజల కలను నిజం చేయడానికి తాను ఎల్లవేళలా కృషిచేస్తానని ప్రజలకు భరోసానిస్తూ బీవీ జయనాగేశ్వరరెడ్డి ముమ్మరంగా ప్రచారాలు కొనసాగిస్తున్నారు. టిడిపి అభ్యర్థి బీవీతోపాటు టిడిపి శ్రేణులు చేస్తున్న విస్తృత ప్రచారాలతో ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ప్రజలు ఎంతో ఆకర్షితులవుతున్నారు. 2014లో గెలిచి అభివృద్ధి చేసిన అనుభవం ఉన్న ‘బీవీ’వైపే ఎమ్మిగనూరు ప్రాంత ప్రజలు మొగ్గు చూపుతున్నట్లు పలువురు అభిప్రాయపడుతున్నారు.


ఎన్నికల ప్రచారాలలో బీవీ

# అన్ని వర్గాల సంక్షేమాభివృద్ధి నా కర్తవ్యం

★ మనందరి బాగు కోసం జగనన్న మళ్లీ రావాలి
★ పట్టణ సమస్యలకు చెక్ పెడతా..
★ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సమావేశంలో బుట్టా

**ఎమ్మిగనూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** పేదల పట్ల ఎంతో చిత్తశుద్ధితో పాలన అందించిన మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వెంట నడుస్తూ అన్ని వర్గాల సంక్షేమాభివృద్ధి నా కర్తవ్యంగా పనిచేస్తా .. మీరందలరూ ఒక సారి అవకాశం అందించి అసెంబ్లీ మెట్లు ఎక్కించండి ప్రతి వార్డు అభివృద్ధికై పాటుపడ తానంటూ బుట్టారేణుక బరోసానిచ్చారు. శుక్రవారం ఎమ్మిగనూరు పట్నంలోని 22, 23, 24, 25 వార్డులలో ఎస్టీ, ఎస్సీ, బిసి, మైనార్టీతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ ఎమ్మిగనూరు మన ముందు పాలకులు ఎలాంటి అభివృద్ధి చేపట్టారో అలానే తాను కూడా ప్రతి గడప ముందుకు సంక్షేమంతో పాటు అభివృద్ధిని అందించడం జరుగుతుందన్నారు. మళ్లీ మన జగనన్న ముఖ్యమంతిని చేసుకోవాలన్న సంబకల్పంతో రెండు ఓట్లు 13వ తేదిన బటన నొక్కాలని సూచించారు.. జగనన్న పథకాలను అడుగు అడుగున అడ్డుకునేందకు



చంద్రబాబు , దత్త పుత్రుడు పవన కళ్యాన్‌లు ఎన్ని కుట్రలు పన్నారో ప్రజలు గమనించి తీర్పును ఇస్తే కూటమి నేతల మైండు బ్లాక్ కావాలన్నారు. ఏదైనా చెప్పింది చెయ్యాలంటే లది జగన్‌తోనే సద్యం అన్నారు. 14 ఏళ్లు రాష్ట్ర ప్రజలకు వాపంగానే చంద్రబాబు పాలన కొనసాగిందన్నారు. మళ్లీ సంక్షేమ సారద్యం రాబోతుందని ముందే వరుణ దేవుడు సాంకేతాలు ఇస్తున్నారన్నారు. అదే చంద్రబాబు వస్తారంటే



క్షామంతోనే పాలన ఆరంభం అవుతుందని ఎద్దేవ చేశారు. పట్ణం నెలకున్న ప్రతి సమస్యకు చెక్ పెడతా అన్నారు. యవత కోసం నిరుద్యోగ నిర్మూలన దిశగా అడుగులు వేస్తున్నా అన్నారు. చిన్నతరహా పరిశ్రమలు సాదించి తీసుకురావడం జరుగుతుందన్నారు. తాగునీరు సమస్యను తీరుస్తా మన్నారు. స్కిల్ డెవలప్ మెంట్ తో మరింత ఉద్యోగ అవకాశాలు అందుతాయన్నారు. కావున మల్లీ జగనన్న ముఖ్యమంత్రి కావాలంటే రెండు ఓట్లు ప్యాన్‌కు బటన నోక్కడం మరవకండి అన్నారు.

# వైసీపీని నమ్మి మోసపోవద్దు

– అన్ని వర్గాల వారిని ఆదుకుంటాం
– నంద్యాలలో అభివృద్ధి టీడీపీ సొంతం
– మాజీ మంత్రి ఎన్ఎండి ఫరూక్



ఫరూక్, ఏవి సుబ్బారెడ్డిలను గజ మాలతో సన్మానిస్తున్న దృశ్యం

**నంద్యాల, మేజర్‌న్యూస్‌బ్యూరో :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని మరోసారి నమ్మి మోసపోవద్దని మాజీ మంత్రి ఫరూక్ ప్రజలకు పిలుపునిచ్చారు. నంద్యాలలో అభివృద్ధి టీడీపీ సొంతమన్నారు. నియోజకవర్గంలోని అన్ని వర్గాల వారిని ఆదుకుంటా మన్నారు. ప్రజాగళంలో భాగంగా ఆయన ఆర్ఐసి మాజీ చైర్మెన్ ఏవి సుబ్బారెడ్డి, డా. రవికృష్ణ, ఫయాజ్‌లతో కలసి శుక్రవారం నంద్యాలలో సుడిగాలి పర్యటన చేశారు. పెద్ద చర్చి ఏరియా, జ్ఞానాపురం, విజయపురి, బర్మాశాల, ఎంఎస్‌నగర్, మూలసాగరం, గాంధీ నగర్, ఘట్టాల్‌నగర్, బొమ్మలసత్రం ఏరియాల్లో మాజీ కౌన్సిలర్లు కొండారెడ్డి, చిన్న హుసేని, కృపాకర్, కోదండ, విశ్వం, దానం, బాష, మౌలాలి, పోలిరెడ్డి, సుబ్బారెడ్డి, ప్రసాద్, రమణ, శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫరూక్ మాట్లాడుతూ 20 ఏళ్ళుగా శిల్పా కుటుంబం నంద్యాలకు ఏం చేశారో ప్రజలకు చెప్పాలన్నారు. గత ప్రభుత్వ హాయాంలో మిగిలిపోయిన పనులను పూర్తి చేసి ప్రారంభోత్సవాలు చేశారన్నారు. శిలాఫలకాలకే శిల్పా కుటుంబం పరిమితమైందన్నారు. తెలుగుదేశం హాయాంలో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్, టౌన్ హాల్, పార్కుల నిర్మాణం, ఎన్టీఆర్ కాంప్లెక్స్, పోలీసుస్టేషన్లు, చర్చిలు, గుడుల నిర్మాణాలతోపాటు మరమ్మత్తులకు నిధులు కేటాయించామన్నారు. సాయిబాబా గుడి ఏర్పాటు చేశామన్నారు. అభివృద్ధి అంటే తెలుగుదేశమని, తెలుగుదేశం అంటే అభివృద్ధి అని గుర్తు చేశారు. రోడ్ల విస్తరణ తెదేపా హాయాంలో జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతి పల్లెకు తాగునీటికై శాశ్వత పరిష్కారం

★ అమ్మను గెలిపించాలి .. సంక్షేమం పొందాలి ★ బుట్టా ప్రతుల్



**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** నందవరం మండలంలో ప్రతి పల్లెలో ఎదుర్కోంటున్న తాగునీటి సమప్యకు శాస్వత పరిష్కారం చూపుతాం అని ఎమ్మిగనూరు వైకాపా అభ్యర్థి బుట్టా రేణుక తనయుడు బుట్టా ప్రతుల్ పేర్కోన్నారు. శుక్రవారం నందవరం మండలం టి. సోమలగూడూరు గ్రామంలో గడప గడప ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఓటర్లకు ఈ నెల 13వ తేదిన జరిగే ఎన్నికల్లో అమ్మ బుట్టా రేణుకమ్మను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. జగనన్న ప్రభుత్వం వస్తేనే మళ్లీ వాలెంటియర్ వ్యవస్థతో యధావిధిగా సంక్షేమం అందుతుందన్నారు. ఇచ్చిన మాటకు క ట్టుబడిగా ఐదేళ్ల పేదలను ఆదుకున్న నేత మన జగనన్న అన్నారు.అలాంటి నాయకుడు మళ్లీ మన రాష్ట్రానికి చాలా అ ప ్ స ం ం ఉందన్నారు. అందుకుగా ను ఫ్యాన్ గుర్తుకు ఓటు వెయ్యాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### అత్తమ్మ గెలుపు మన సంక్షేమానికి నాంది.. బుట్టా సాహితీ



ఎమ్మిగనూరు పట్టణ శివారు కాలనీలు అభివృద్ధితో పాటు సంక్షేమం అందిరావాలంటే ఇక్కడ ప్రజలు అత్తమ్మ బుట్టారుణుకను అత్యధిక మెజార్టీతో గెలపించాని బుట్టా కోడలు సాహితీ పిలుపునిచ్చారు శుక్రవారం ఎమ్మిగనూరు పట్టణంలో 8వ వార్డులో ఇంటింటా ఎన్నికల ప్రచారం చేపట్టారు . ఈ సందర్భంగా కాలనీ వాసులు అపూర్వ స్వాగతం పలికారు. రానున్న రోజుల్లో పేదలకు మరింత మంచి జరగాలంటే జగనన్న ముఖ్యమంతి కావాలన్నారు. అలాంటి ఆశయంలో మనందరం రెండు ఓట్లు 13వ తేదిన ఫ్యాన్ గుర్తుకు ఓటు వెయ్యాలన్నారు.

# వైసీపీని భారీ మెజార్టీతో గెలిపించండి



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న కాటసాని రాంభూపాల్‌రెడ్డి

**కల్లూరు, మేజర్‌న్యూస్:** వైసీపీని ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని పాణ్యం నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కల్లూరు అర్బన్ పరిధిలోని 32, 33, 35వార్డుల్లో రోడ్ షో ద్వారా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నంద్యాల పార్లమెంటు ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డితో కలిసి ఆయన ఇంటింటా తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. జగనన్నను మళ్లీ సీఎం చేసుకుంటేనే మనకు, మన రాష్ట్రానికి భవిష్యత్తు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు సాన శ్రీనివాసులు, మైతాపు నరసింహులు, సాపూరి మాధురి, సాపూరి వీరయ్య, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల భూములను కాజేసేందుకే ల్యాండ్ టైటిలింగ్ యాక్టు



గజమాలతో బీసీకి స్వాగతం పలుకుతున్న దృశ్యం



**బనగానపల్లె, మేజర్‌న్యూస్ :** ప్రజల భూములను కాజేసేందుకే జగన్ మోహన్ రెడ్డి ల్యాండ్ టైటిలింగ్ యాక్టును తీసుకొచ్చారని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి అన్నారు. ప్రజాగళం కార్యక్రమంలో భాగంగా శుక్రవారంనాడు బనగానపల్లె మండల పరిధిలోని పలుకూరు గ్రామంలో ఆయన పర్యటించారు. వారికి పలుకూరు గ్రామ ప్రజలు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఇప్పటి వరకు బిజేపి పాలిత రాష్ట్రాలతోసహా ఏ రాష్ట్రంలోను ల్యాండ్ టైటిలింగ్ యాక్టు అమలులో లేదు. ఆ చట్టానికి తీసుకొని రావడానికి జగన్ మోహన్ రెడ్డి ఎందుకు తొందర పడుతున్నాడని ప్రశ్నించారు. ప్రజల భూములను కబ్జా చేసేందుకే ఈ యాక్టు తీసుకువచ్చారని 2023 అక్టోబరు 31 నుంచే ఈ యాక్టు అమలులో ఉన్నట్లు వైకాపా ప్రభుత్వం 512 జివొను తీసుకొచ్చిందన్నారు. ఈ ఎన్నికల్లో ప్రజలను మోసం చేయడానికి ఈ చట్టానికి మార్గదర్శకాలు ఇవ్వలేదంటూ నాటకాలాడుతున్నారన్నారు. జగన్ రెడ్డి బినామి కంపెనీ ఇండోఫోల్ కంపెనీకి ఒక్క రామయ్యపట్నం పరిసరాల్లో 8500 ఎకరాల రైతుల భూములను కారు చౌకగా చక్కబెట్టే ప్రయత్నం చేశారన్నారు. ఇలా రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో భూములను కారు చౌకగా కట్టబెడుతున్నారని ఆరోపించారు. 5సంవత్సరాలపాటు అధికారంలో ఉన్న స్థానిక ఎమ్మెల్యే పలుకూరు గ్రామానికి ఏమి చేశారని ప్రశ్నించారు. త్రాగునీటి సమస్య తీర్చలేక పోయారని ప్రతిపక్షంలో ఉండి కూడా తాను ట్యాంకర్లను పెట్టి సమస్యలు తీరుస్తున్నాన్నాడు. నాపరాయి పరిశ్రమ కూడా నాశనం చేశాడని నాపరాయి ట్రాక్టర్ రోడ్డుమీదికి రావాలంటేనే భయపడుతున్నారని హెవీ లోడ్ పేరుతో వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. వైకాపా నాయకులు ఆడవాళ్ల మీద దౌర్జన్యం చేసే పరిస్థితికి దిగజారిపోయారన్నారు. జూన్ 4వ తేదీన తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రావడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# ముస్లింల ద్రోహి జగన్

– నంద్యాలను సర్వనాశనం చేసిన శిల్పా : ఫరూక్
కెసికెనాల్ రైతులకు నీరు అందించని వైసీపీ
– రాష్ట్ర విభజనతో వందేళ్ళు వెనక్కి : బైరెడ్డి



మాట్లాడుతున్న ఫరూక్ చిత్రంలో బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** ఐదేళ్ళలో ముస్లిం మైనార్టీలకు జగన్ ఒక్క పథకం ప్రవేశ పెట్టకుండా ద్రోహిగా నిలిచిపోయారని మాజీ మంత్రి ఫరూక్ అన్నారు. నంద్యాలను శిల్పా కుటుంబం 20 ఏళ్ళుగా సర్వనాశనం చేసిందన్నారు. టీడీపీ రంజాన్ తోఫా అందిస్తే వైసీపీ రద్దు చేసిందన్నారు. ఇమామ్ , ముజావర్లకు రూ. 15000లు ఇస్తానని చెప్పి మోసం చేశారన్నారు. ఇస్లామిక్ బ్యాంక్ ఏర్పాటు చేస్తానని వాగ్దానం చేసి ఊసే ఎత్తడం లేదన్నారు. దుల్హన్ పథకానికి చెల్లు చీటీ చేశారన్నారు. ప్రజాగళంలో భాగంగా ఆయన బైరెడ్డితో కలసి నంద్యాల నియోజకవర్గం గోస్పాడు మండలం యాళ్ళూరు గ్రామంలో గంగుల వెంకటరెడ్డి, శంకర్‌రెడ్డి, బాలీశ్వరరెడ్డిల ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫరూక్ మాట్లాడుతూ నేను మంత్రిగా ఉన్నప్పుడు శిల్పా కుటుంబం రాజకీయాల్లో లేరని, అలాంటి వారు నన్ను ఎలా ప్రశ్నిస్తారన్నారు. ఒక్కసారి చరిత్రను తిరిగేయ్యాలని కోరారు. నా హాయాంలో నంద్యాల ఎంత అభివృద్ధి చెందిందో తెలుసుకోవాలని సూచించారు. ప్రజలు వైసీపీ నేతల మాటలు నమ్మే పరిస్థితి లేదన్నారు. బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ కెసి కెనాల్ రైతులకు జగన్ ప్రభుత్వం నీరు అందించలేదన్నారు. రైతులు పంట సాగు చేసుకుంటే నీరు ఇవ్వలేమని జిల్లా కలెక్టర్‌తో నోటిసులు ఇచ్చిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. సీమ ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ఒక్క రూపాయి నిధులు కేటాయించలేదన్నారు. జీవో 365తో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల గొంతు కోశారన్నారు. ఉమ్మడి మద్రాస్ నుంచి విడిపోయిన రాష్ట్రంలో రాయలసీమకు అన్యాయం జరిగిందన్నారు. బళ్ళారి జిల్లా, తుంగభద్ర డ్యాంను పోగొట్టుకున్నామన్నారు. తాజాగా రాష్ట్ర విభజనతో మరో వందేళ్ళు వెనక్కి వెళ్లిపోయామన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే రాయలసీమకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మన నంద్యాల ..మన అభ్యర్థి

**– తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్**



ఎన్ఎండి ఫరూక్

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** నలభై ఒక్క సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ అనుభవం ఎన్నో పాఠాలను నేర్పింది. నంద్యాల ప్రజలు శాంతి కాముకులను కోరుకుంటారు. ఆ దిశగానే రాజకీయ జీవితాన్ని కొనసాగిస్తున్నాను. మంత్రిగా, శాసనసభ డిప్యూటి స్పీకర్‌గా, మండలి చైర్మెన్‌గా నంద్యాలలో అభివృద్ధికి బాటలు వేశాను. అధిష్టాన నిర్ణయమే శిరోధార్యం. కౌన్సిలర్ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన తనకు అధికారులు సైకిల్ గుర్తును కేటాయించారు. తన సుధీర్ఘ రాజకీయం సైకిల్ పార్టీ గుర్తు అయిన తెలుగు దేశం పార్టీలోనే కొనసాగుతుంది. రాజకీయాలకు అతీతంగా ప్రజలకు సేవలు అందిస్తున్నాను. ఐదు సార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసి మూడు సార్లు గెలుపొందారు. రెండు సార్లు ఓటమిని చవి చూశారు. ఎంపిగా రెండు సార్లు పోటీ చేసి ఓటమిని మూటకట్టుకున్నారు. 20 ఏళ్ల తరువాత నాల్గవసారి అసెంబ్లీ బరిలో దిగారు. మన నంద్యాల టీడీపీ అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ పర్సనల్ టచ్‌ను సూర్య న్యూస్ అందిస్తుంది.

**పేరు :** నశ్యం మహమ్మద్ ఫరూక్
**విద్యార్హత :** ఎస్ఎస్ఎల్‌సి
**పుట్టిన తేది :** 15-05-1950
**పుట్టిన ఊరు :** ముసలిమడుగు గ్రామం, కొత్తపల్లి మండలం, నంద్యాల జిల్లా
**తల్లిదండ్రులు :** ఇబ్రహీం ఖలీల్, జనత్ బీ
**పెళ్లిరోజు :** 9 జనవరి 1974
**భార్య :** మహబూబ్ చాంద్
**సోదరులు :** ఇస్మాయిల్, జబ్బార్ మియా, జమాల్ సాహెబ్, ఖుద్దూస్
**సోదరీమణులు :** రమిజాబీ, జుబేదాబీ, జైబున్ని సా, సలీమున్నిసా, ముంతాజ్ బేగం, మొహిద్దీన్ బీ
**కుమార్తె :** ఎన్ఎండి ఫర్వానా
**కుమారుడు :** ఎన్ఎండి పర్వీజ్, ఎన్ఎండి ఫయాజ్, ఎన్ఎండి ఫిరోజ్, ఎన్ఎండి ఫాజిల్, ఎన్ఎండి ఖలీల్
**డ్రెస్:** కంపర్టబుల్
**ఆహారం:** వెజ్‌టేరియన్
**రాజకీయ ప్రవేశం:** 1983
**ఆటలు:** క్రికెట్, వాలీబాల్
**ఇష్టమైన కవులు :** ఎద్దనపూడి సులోచన రాణి, యండమూరి వీరేంద్రనాథ్
**వాహనం :** ఫార్చ్యూనర్
**ఇష్టమైన నేత :** ఎన్టీఆర్
**ఇష్టమైన నటి :** సావిత్రి
**ఇష్టమైన నటుడు :** ఎన్టీఆర్, అక్కినేని నాగేశ్వరరావు
**ఇష్టమైన ప్రదేశం :** నంద్యాల
**స్ఫూర్తి :** ఎన్టీఆర్
**హాబీలు:** పుస్తక పఠనం

### ప్రతి నిరుద్యోగికి యువగళం నిధి కింద

# నెలకు మూడు వేలు-మనోరమ



సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తున్న దృశ్యం

**అవుకుమేజర్,న్యూస్:** బనగానపల్లె తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బీసీ జనార్ధన్ రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన ప్రజాగళం కార్యక్రమంలో మనోరమ రెడ్డి, వంగాల పరమేశ్వర రెడ్డి పాల్గొన్నారు. ముందుగా గ్రామ టీడీపీ, జనసేన నాయకులు ఘనస్వాగతం పలికారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిరుద్యోగుల పరిస్థితి దారుణంగా మారిందని ఉద్యోగాలు లేక యువత దిక్కుతోచని స్థితిలో ఉన్నారని ఉద్యోగాలు కల్పించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని అన్నారు. ప్రతి సంవత్సరం జాబ్ క్యాలండరు వదులుతా అని చెప్పి తీరా ముఖ్యమంత్రి అయ్యాక యువతను నట్టేట ముంచారన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే యువగళం పథకం ద్వార ఆంధ్రప్రదేశ్‌లోని 20లక్షల నిరుద్యోగులకు ఉపాధి మరియు ప్రతి నిరుద్యోగికి యువగళం నిధి కింద 3000రూపాయలు ఇస్తుందని ఈ సందర్భంగా 6 భవిష్యత్తు గ్యారంటీల పథకాల గురించి ప్రజలకు వివరించారు. టీడీపీ , జనసేన, బిజేపి నాయకులు, కార్యకర్తలు, బీసీ అభిమానులు పాల్గొన్నారు.

# అభివృద్ధి జరగాలంటే వైసీపీకి ఓటేయండి: గంగుల

**జనాదరనే మా బలం.. గంగుల సుడిగాలి పర్యటన**





**చాగలమర్రి, మేజర్‌న్యూస్ :** పల్లెలు పట్టణానికి పట్టుకొమ్మలని,ఈపట్టుకొమ్మ లాంటి పల్లెలు అభివృద్ధి జరగాలంటే అభివృద్ధి చేసే వారికి ఓటేయాలని ఆళ్లగడ్డ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి అభ్యర్థి గంగుల బిజేంద్రారెడ్డి, శుక్రవారం మండలంలోని ముత్యాలపాడు తండా, చక్రవర్తుల పల్లి, ముత్యాలపాడు, ఓ జి తాండ, డి.వనిపెంట, చెంచుగూడెం, తోడేళ్లపల్లె గ్రామాలలో సుడిగాలిలా పర్యటించి రోడ్ షో నిర్వహించారు . ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గంగుల నాని మాట్లాడుతూ ఈనెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో పచ్చ కూటమి కుక్కలను ఓటర్లు తీ ప్పి కొట్టాలని ఆయన పిలుపునిచ్చారు జగన్ పాలనలో రాష్ట్రము సుభిక్షంగా ఉంటుందన్నారు. ఇందుకు నిదర్శనమే మే నెలలో వర్షాలు రావడం ప్రభుత్వానికి ఏర్పడడానికి, శుభ సూచకం కాదా అన్నారు. నియోజకవర్గ టిడిపి అభ్యర్థిపై నమోదైన కేసులకు గంగుల కుటుంబానికి కానీ వైసీపీ ప్రభుత్వాన్ని కానీ ఎలాంటి సంబంధం లేదన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగాలంటే మరోసారి వైసీపీ ప్రభుత్వానికి పట్టం కట్టాలన్నారు. తోడేళ్ల పల్లె గ్రామం అభివృద్ధి చెందిందంటే గంగుల కుటుంబ పాలనలోనే సాధ్యమైంది అన్నారు. ఈగ్రామంలో వైసీపీకి ఒకే ఒక్కడు మిగిలారు అనడం అవివేకతనానికి నిదర్శనం అన్నారు. 2019 ఇచ్చిన మెజార్టీ కంటే ఇప్పుడు భారీ మెజార్టీ ఇచ్చి అభివృద్ధి తోడ్పడాలని పిలుపునిచ్చారు.టిడిపి మోసపూరి హామీలను ఎవరు నమ్మవద్దని ఎవరైనా నమ్మితే కష్టాలు కొన్ని తెచ్చుకున్నట్టే అన్నారు. ఆళ్లగడ్డ అభివృద్ధి చెందాలంటే మరో సారి అవకాశం ఇవ్వాలని కోరారు. ఆయన వెంట మండల పార్టీ కన్వీనర్ కుమార్ రెడ్డి, ఎంపీపీ వీరభద్రుడు, సీనియర్ నాయకులు పత్తి నారాయణ, శేషురమేష్, తబ్బిబ్ పవన్ కుమార్ గౌడ్(బాబు)సింగిల్‌విండో అధ్యక్షులు దస్తగిరి, దేవేంద్ర నాథ్ రెడ్డి నరసింహారెడ్డి, బోల్లవరం శ్రీనివాసరెడ్డి ఎంపిటీసీ వరికూటి వెంకట్ రాముడు, సుబ్బరాయుడు, గుర్రప్ప, సర్పంచులు శంకరమ్మ భాయ్, రేనాటిబాలేశ్వర్‌రెడ్డి, గోవిందయ్య, మార్కెట్ యార్డ్‌మాజీ చైర్మన్ ఉప్పలపాటి రవి, సుబ్బయ్య శ్రీధర్, వీరయ్య, మురళీ కృష్ణారెడ్డి, బయన్న,అంకాలరెడ్డి, ప్రతాపరెడ్డి, యామా ఓబుల్ రెడ్డి, నరేష్ సింహారెడ్డి, అంకాల రెడ్డి, రంగయ్య, గిరి లూకా ప్రసాద్, రెహమాన్, చాంద్ బాషా, జయరాముడు, తిక్కన్న ప్రతాపు తదితరులు పాల్గొన్నారు.

## ఆస్పరి మండలం తెలుగుదేశం పార్టీకి కంచుకోట

**– వీరభద్రగౌడ్ గెలుపుకోసం వైకుంఠం ప్రసాద్ కృషి**
**– మాజీ టీడీపీ ఇంచార్జీ వైకుంఠం జ్యోతి ప్రసాద్**

**ఆస్పరి, మేజర్ న్యూస్ :** ఆస్పరి మండలంలోని గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ స్థాపించినప్పటి నుంచి తెలుగుదేశం పార్టీ కోసం టీడీపీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి మండలానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చారని ఆలూరు నియోజకవర్గ మాజీ టీడీపీ ఇంచార్జీ వైకుంఠం జ్యోతి ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన ఆస్పరిలో అంబేద్కర్ సర్కిల్ వద్ద రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాజీ ఎంపిపి కృష్ణ యాదవ్ ప్రజలనుద్దేశించి ఆయన మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీకి బలమైన నాయకత్వం ఉందని, ఈ మండలం స్వర్గీయ వైకుంఠం శ్రీరాములు పుట్టినప్పటి నుండి నేటి వరకు గట్టి పునాదులు వేశారని పార్టీ కార్యకర్తలు కూడ పార్టీకోసం శ్రమించే వ్యక్తులు ఇక్కడఉన్నారన్నారు.వర్గవిభేదాలకు తావు లేకుండా తెలుగుదేశం పార్టీకోసం త్యాగాలు కూడ చేశారన్నారు. ఆలూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ వీరభద్రగౌడ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని,వీరభద్రగౌడ్,ఎంపిఅభ్యర్థిపంచలింగాల నాగరాజు గెలుపుకోసం నా కుటుంబం శక్తివంఛనా లేకుండా కృషి చేస్తామన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, చంద్రబాబు నాయుడు సీఎం అయ్యే రోజులు మరీ కొద్ది రోజులు ఉందన్నారు.ఆస్పరి మండల ప్రజలందరూ వీరభద్రగౌడ్ గెలుపు కోసం కృషి చేసి ఆయన విజయంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం కార్యకర్తలు వైకుంఠం దంపతులకు గజమాలతో సన్మానించారు. అనంతరం ఎస్సీ, బీసీ కాలనీలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసీ నరసప్ప, మాజీ మార్కెట్‌యార్డు డైరెక్టర్ సంజన్న, యాగంటి రఘు, వెంకట కృష్ణ, రఘు, సుదర్శన్, తిమ్మన్న, వీరేష్, శ్రీనివాసులు, బిజెపి కన్వీనర్ వెంకటరమణ, జనసేన అరవింద్, తదితరులు పాల్గొన్నారు.


यूनियन बैंक Union Bank of India
**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
(భారత ప్రభుత్వరంగ సంస్థ)
శ్రీనివాసనగర్ శాఖ, ఇ.నెం.25/568, శ్రీనివాస నగర్, నంద్యాల

సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)కు నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఇంతకు ముందరి ఆంధ్రా బ్యాంక్, ఇప్పటి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు తనఖా పెట్టబడిన / ఛార్జ్ చేయబడిన దిగువ వివరించిన స్థిరాస్తి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిచే సంభావిత (కన్‌స్ట్రక్టివ్) స్వాధీనం చేసుకోబడినదని, దిగువ తెలిపిన రుణగ్రహీత(లు), కో-ఆబ్లిగెంట్స్ మరియు హామీదారు(ల) (పట్టికలో వివరాలు పేర్కొనబడినవి) నుండి ఇంతకు ముందరి ఆంధ్రా బ్యాంక్, ఇప్పటి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెల్లించ వలసిన బకాయి (పట్టికలో తెలియజేయ బడింది) మొత్తం రాబట్టుకునుటకు సదరు ఆస్తి "ఎక్కడ ఎలా ఉన్నది", "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అదే" ప్రాతిపదికన **29.05.2024**న సమయం **15.00** గంటల నుండి **16.00** గంటల మధ్య విక్రయించబడునని ప్రజలకు సాధారణంగా మరియు రుణగ్రహీత(లు), కో-ఆబ్లిగెంట్స్ & హామీదారు(ల) (పట్టికలో వివరాలు ఇవ్వబడినవి)కు ముఖ్యంగా ఇందుమూలంగా నోటీసుఇవ్వడమైనది. రిజర్వు ధర, బయానా దిగువ తెలిపిన విధంగా ఉంటాయి.

ఖాతా పేరు, రుణగ్రహీత/లు, హామీదారు/లు, మొదలగు వారి పేర్లు :
1). శ్రీ సయ్యద్ ఖాదర్ వలి (దరఖాస్తుదారు) తండ్రి పేరు: సయ్యద్ అన్వర్ బాషా, ఇంటి నెం. 28/862 బి1, సర్వే నెం. 394/బి3, ఏకలవ్య నగర్, నూనెపల్లి పిన్ - 518502, నంద్యాల, ఆం.ప్ర.
2). శ్రీ షేక్ చిన్న బాషా (కో-ఆబ్లిగెంట్) తండ్రి పేరు: ఎస్. దిలవార్‌సాహెబ్, ఇంటి నెం. 28/875, ఏకలవ్య నగర్ పిన్ - 518501, నంద్యాల, ఆం.ప్ర.

నిర్మాణాత్మక(కన్‌స్ట్రక్టివ్) స్వాధీనతలోని ఆస్తి : నంద్యాల, నూనెపల్లి, ఏకలవ్య నగర్ వద్ద సర్వే నెం. **394/బి3** పైకి డి.నెం. **28/862**-బి1 వద్ద శ్రీ సయ్యద్ ఖాదర్‌కు చెందిన **38.6** చ.గజాల విస్తీర్ణపు ఇంటి స్థలం మరియు భవనం యావత్తు. దీని హద్దులు : తూర్పు: సయ్యద్ అన్వర్ బాషా యొక్క స్థలం, పడమర: సయ్యద్ అమీర్ బాషా వరండా, ఉత్తరం: రస్తా, దక్షిణం: దోమల నరసింహులు ఉరఫ్ సంటెన్న స్థలం.

రిజర్వు ధర: రూ. **12,00,000/-** (రూపాయలు పన్నెండు లక్షలు).
దరావతు: రూ. **1,20,000/-** బిడ్ పెంపుదల : రూ. **20,000/-**
IFSC CODE: UBIN0815781 A/c No. 157811980050000

రుణ బకాయి మొత్తం: రూ. **3,85,257.92** (రూపాయలు మూడు లక్షల ఎనభై అయిదు వేల రెండు వందల యాభై ఏడు మరియు పైసలు తొంభై రెండు) మరియు తదుపరి వడ్డీ.
దరావతు దాఖలుకు చివరి తేది : **28.05.2024** సాయంత్రం 5.00 గంటల వరకు.

ఇ-వేలం తేదీ మరియు సమయం: **29.05.2024**న సాయంత్రం **15.00** గంటల నుండి **16.00** గంటల మధ్య. వేలం యొక్క చివరి 10 నిమిషాలలో బిడ్ వేయబడినచో వేలం యొక్క ముగింపు సమయం ప్రతిసారి 10 నిమిషాలు పొడిగించబడును.

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం www.unionbankofindia.co.in మరియు ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్ www.mstcecommerce.comలో ఉన్న లింకును చూడగలరు.
తేది: **09.05.2024**, ప్రదేశం: నంద్యాల. అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా


# ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయం అనే నినాదంతో ఎన్టీఆర్ స్థాపించిన పార్టీ.. బైరెడ్డి

**– రాష్ట్రంలో టీడీపీ ప్రభంజనం సృష్టిస్తుంది**
**– సూపర్ సిక్స్ పథకాలు పేదలకు వరాలు**
**– మీ ఆడపడుచును ఆశీర్వదించండి (బైరెడ్డి శబరమ్మ)**

**మిడ్తూరు, మేజర్‌న్యూస్ :** మీరు టీడీపీకి ఓటు వేస్తే అభివృదికి నాంది పలికినట్లే అని ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయం అన్న గారు స్థాపించిన పార్టీ టీడీపీ అని టీడీపీ పేదల పార్టీ అని బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి మిడ్తూరు రోడ్డుషోలో ఆయనకు ప్రజల బ్రహ్మరథం పట్టారు. దారి పొడవునా ప్రజలు ఆదరాభిమానాలు చూపిస్తూ అడుగడుగున పూల వాన కురిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం సస్యశ్యామలం అభివృద్ధే మా ధ్యేయం అంటూ మండలంలో తాగునీటి సమస్య కార్యకర్తలకు అండగా ఉంటానని బైరెడ్డి శబరమ్మను అఖండ మెజారిటీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన సైకో ముఖ్యమంత్రిని ఇంటికి పంపించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. మ్యానిఫెస్టో చూసి జగన్ కౌంట్‌డౌన్ మొదలైందని కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే ఒక నాయకుడు మల్లిఖార్జున సాగర్ ప్రాజెక్టు నిర్వీర్యం అయ్యిందని చెబుతుంటే మరోపక్క అదే వైసీపీకి చెందిన నాయకుడు మల్లిఖార్జున ప్రాజెక్టును పూర్తి చేస్తామని హామీ ఇస్తున్నాడు. అందుకే కూటమి అభ్యర్థి అయిన శబరమ్మను గెలిపించుకుంటే చంద్రబాబు వద్దకు వెళ్ళి ఆ ప్రాజెక్టును నిలిపివేద్దామని అది కాకుండా లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని తీసుకొస్తామని ప్రజలకు హామీ ఇచ్చాడు. బాబు సూపర్ సిక్స్ పథకాలు పేదలకు వరాలని ముస్లింలకు, హిందువులకు సంక్రాంతి కానుక, రంజాన్ తోఫా, దుల్హన్ పథకం, పెళ్ళి కానుకలను పునరుద్దరిస్తామని స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మార్చే శక్తి బాబుకే సాధ్యమని నందికోట్కూరు నియోజకవర్గం అభివృద్ధి కొరకు పాటు పడే నాయకుడే లేడని గతంలో టీడీపీ ఉన్నప్పుడు నేను చేసిన అభివృద్ధి తప్ప ఏమి జరగలేదని విమర్శించాడు. అందుకే మోసపూరిత ప్రభుత్వాన్ని గద్దె దింపండని జగన్ వస్తే ఉచిత ఇసుక, జే-బ్రాండ్స్ మద్యాన్ని తొలగిస్తామని టైటిల్ లీడింగ్ యాక్టు రద్దు పరచే వరకు పోరాడుతామని మీడ్తూరు నుండే జగన్ నెంబర్ రాళ్ళను పీకి పడేసి భూయాజమాన్య చట్టాన్ని రద్దు చేసే వరకు పోరాడదామని తెలిపారు. మే 13వ తేది జరుగబోయే సార్వత్రిక ఎన్నికల్లో బైరెడ్డి శబరమ్మకు ఒక ఓటు, గిత్తా జయసూర్యకు మరొక ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ కాతా రమేష్‌రెడ్డి, బన్నూరు శ్రీనివాస్‌రెడ్డి, తువ్వా భగీరథరెడ్డి, తువ్వా అయ్యపురెడ్డి, సల్కోటి గోవర్ధనరెడ్డి, భూపాల్‌రెడ్డి, స్వామిరెడ్డి, వంగాళ సీతారాంరెడ్డి, తలముడిపి అంకిరెడ్డి, దేరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, చిన్న భద్రారెడ్డి, జనసేన నాయకుడు సంపత్, మాజీ సర్పంచ్ చింతలపల్లి వెంకటేశ్వరెడ్డి, యరబం ప్రమోద్‌రెడ్డి, కురువ గోకారి, నాగేశ్వరరావు తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



రోడ్డుషోలో పాల్గొన్న బైరెడ్డి

# గంగుల రోడ్‌షోకు పోటెత్తిన జనం

అభివృద్ధిని చూసి ఓటెయ్యండి



**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** ఈనెల 13న జరిగే సార్వత్రిక ఫైలు వే ఓ ఎన్నికల్లో భాగంగా చాగలమర్రి పట్టణంలో ఆళ్లగడ్డ నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి గంగుల బిజేంద్రారెడ్డి శుక్రవారం ఎన్నికల రోడ్ షో నిర్వహించారు. ఈ రోడ్ షో వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర జల వనరుల శాఖ ప్రభుత్వ సలహాదారులు గంగుల ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు అశేష జన వాహిని మధ్య రోడ్డుపై నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ సెంటర్లో అశేష జన వాహిని ఉద్దేశించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ జల వనరుల సలహాదారులు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తల ఉత్సాహం అభిమానం పెద్ద ఎత్తున తరలిరావడం ఆనందదాయకంగా ఉందన్నారు. ఇదే ఉత్సాహం ఈనెల 13న సర్వత్రిక ఎన్నికల్లో చూపించి అత్యధికమెజార్టీ రావాలని పిలుపు నిచ్చారు . శాసనసభ్యర్టీ గంగుల బీజేంద్రరెడ్డి మాట్లాడుతూ చాగలమర్రి కి చేసిన అభివృద్ధిని చూసి ఆశీర్వదించాలని కోరారు. ఈ ర్యాలీలో రాష్ట్ర ముస్లిం మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ బాబూలాల్, మండల పార్టీ అధ్యక్షుడు కుమార్ రెడ్డి, ఎంపీపీ వీరభద్రుడు, జగదీశ్వర్‌రెడ్డి, రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి చుండూరు వెంకటరమణ, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు గణేష్ రెడ్డి,చక్రం ప్రొప్రైటర్ షబ్బీర్ అహ్మద్, ఉప సర్పంచ్ మహమ్మద్ సుహెల్, మండల అధ్యక్షుడు మహమ్మద్ రఫీ, నాయబ్ రసూల్, భారత్ గ్యాస్ రఫీ,ఖాదర్ భాషా, జిగి గారి ఇబ్రహీం, ఆర్ఎస్ రమణ, తోమ్మంద్రునాగేంద్ర కుమార ఐడియాబాబు,యువజన అధ్యక్షులు ఒలిస్పా గారి షరీఫ్, బురానుద్దీన్ , సాదిక్ టోపి భాష, వలిసాగారి రఫీ మండల పార్టీ ప్రతినిధి, ప్రచార కార్యదర్శి పెయింటర్ రఫీ తదితరులు పాల్గొన్నారు.


यूनियन बैंक Union Bank of India

**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

(భారత ప్రభుత్వరంగ సంస్థ)

మునిసిపల్ మెయిన్ రోడ్డు శాఖ, ఆదోని(800023)

ఫోన్ నెం. 08512-251870 email: ubin0800023@unionbankofindia.bank

సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)కు నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఇంతకు ముందరి ఆంధ్రా బ్యాంక్, ఇప్పటి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు తనఖా పెట్టబడిన / ఛార్జ్ చేయబడిన దిగువ వివరించిన స్థిరాస్తి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిచే సంభావిత (కన్‌స్ట్రక్టివ్) స్వాధీనం చేసుకోబడినదని, దిగువ తెలిపిన రుణగ్రహీత(లు), కో-ఆబ్లిగెంట్స్ మరియు హామీదారు(ల) (పట్టికలో వివరాలు పేర్కొనబడినవి) నుండి ఇంతకు ముందరి ఆంధ్రా బ్యాంక్, ఇప్పటి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెల్లించ వలసిన బకాయి (పట్టికలో తెలియజేయ బడింది) మొత్తం రాబట్టుకునుటకు సదరు ఆస్తి "ఎక్కడ ఎలా ఉన్నది", "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అదే" ప్రాతిపదికన **29.05.2024**న సమయం **15.00** గంటల నుండి **16.00** గంటల మధ్య విక్రయించబడునని ప్రజలకు సాధారణంగా మరియు రుణగ్రహీత(లు), కో-ఆబ్లిగెంట్స్ & హామీదారు(ల) (పట్టికలో వివరాలు ఇవ్వబడినవి)కు ముఖ్యంగా ఇందుమూలంగా నోటీసుఇవ్వడమైనది. రిజర్వు ధర, బయానా దిగువ తెలిపిన విధంగా ఉంటాయి.

ఖాతా పేరు, రుణగ్రహీత/లు, హామీదారు/లు, మొదలగు వారి పేర్లు :
1). శ్రీ గుడిపాటి సత్యనారాయణ (దరఖాస్తుదారు) తండ్రి పేరు: జి.గోవిందప్ప, ప్లాట్ నెం. 126సి, సర్వే నెం. 444/ఏ1,2,3, మందగిరి గ్రామం, ఆదోని మండలం, పిన్ - 518301,కర్నూలు జిల్లా, ఆం.ప్ర.
2). శ్రీటి.వాసుబాబు (కో-ఆబ్లిగెంట్) తండ్రి పేరు: టి.సుబ్బారావు,
ఇంటి నెం. 4/343/42, రాంజల్ రోడ్డు, ఆదోని, పిన్ - 518301, కర్నూలు జిల్లా, ఆం.ప్ర.

నిర్మాణాత్మక(కన్‌స్ట్రక్టివ్) స్వాధీనతలో గల ఆస్తి : కర్నూలు రిజిస్ట్రేషన్ జిల్లా మరియు ఆదోని సబ్ రిజిస్ట్రేషన్, మందగిరి గ్రామ పంచాయితి పరిధిలో, ఆర్ఎస్ఏ కాలనీ, సర్వే నెం. **444/ఏ1,2,3** ప్లాట్ నెం. **126** సి (దక్షిణ భాగం) వద్ద శ్రీ జి. సత్యనారాయణకు చెందిన **166.11** చ.గజాల విస్తీర్ణపు నివాస భూమి మరియు భవనం యావత్తు. దీని హద్దులు : తూర్పు: కె.ఎస్. బషీర్ అహ్మద్‌కు చెందిన ప్లాట్ నెం. **125,** పడమర: కాలనీ రోడ్డు, ఉత్తరం: టి. వాసుబాబుకు చెందిన మిగిలిన ప్లాట్ మరియు ఇల్లు, దక్షిణం: కె.ఎస్.మహ్మద్ షఫీకి చెందిన ప్లాట్ నెం. **131.**.

రిజర్వు ధర: రూ. **41,80,000/-** (రూపాయలు నలభై ఒక్క లక్షల ఎనభై వేలు).
దరావతు: రూ. **4,18,000/-** బిడ్ పెంపుదల : రూ. **50,000/-**
IFSC CODE: UBIN0800023 A/c No. 000211980050000

రుణ బకాయి మొత్తం: **2,30,758.17** (రూపాయలు రెండు లక్షల ముప్పయి వేల ఏడు వందల యాభై ఎనిమిది మరియు పైసలు పదిహేడు) మరియు తదుపరి వడ్డీ.

దరావతు దాఖలుకు చివరి తేది : **28.05.2024** సాయంత్రం 5.00 గంటల వరకు.
ఇ-వేలం తేదీ మరియు సమయం: **29.05.2024**న సాయంత్రం **15.00** గంటల నుండి **16.00** గంటల మధ్య. వేలం యొక్క చివరి **10** నిమిషాలలో బిడ్ వేయబడినచో వేలం యొక్క ముగింపు సమయం ప్రతిసారి **10** నిమిషాలు పొడిగించబడును.

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం www.unionbankofindia.co.in మరియు ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్ www.mstcecommerce.comలో ఉన్న లింకును చూడగలరు.
తేది: **09.05.2024**, ప్రదేశం: కర్నూలు. అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా


పోలింగ్‌కు 48గంటల ముందే

## ప్రచారాలు నిలిపేయాలి

**– ఓటింగ్ శాతం పెంచడానికి మీ వంతు సహకరించాలి**
**– ఆదోని ఎన్నికల అధికారి, సబ్ కలెక్టర్**

**ఆదోని,మేజర్‌న్యూస్ :** పోలింగ్ ముగిసే సమయానికి 48గంటల ముందే రాజకీయ ప్రచారాలు నిలిపేయాలని ఆదోని ఎన్నికల అధికారి, సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మ పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం సబ్ కలెక్టర్ చాంబర్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల నిబంధనలను తప్పక పాటించి శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వాహణ నిర్వహించడానికి మీ వంతు సహాయ సహాకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ హసినా సుల్తానా, డివిల్‌పిఓ కార్యాలయ అధికారి వీరభద్రప్ప, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## పోలింగ్ స్టేషన్ల వద్ద కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**గడివేముల, మేజర్‌న్యూస్ :** రానున్న సార్వత్రిక ఎన్నికల సందర్భంగా పోలింగ్ స్టేషన్ల వద్ద కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని గడివేముల ఎస్ఐ బీటీ.వెంకటసుబ్బయ్య అన్నారు. స్టేషన్ సమీపాన ఉన్న నివాస గృహం పోలింగ్ కేంద్రానికి అతి దగ్గరగా ఉండడం వలన గ్రామంలో ఉన్న ఇరు పార్టీల నాయకులు, కార్యకర్తలు పోలింగ్ రోజు మీ ఇంటి వద్దకు వచ్చి అక్కడే ఉండేందుకు ప్రయత్నిస్తారని, కావున మీరు మీ కుటుంబ సభ్యులు తప్ప ఇతరులు ఎవ్వరూ పోలింగ్ రోజున మీ ఇంటిలో కాని, ఇంటి ముంగర కానీ ఉండకుండ చూసుకోవాలసిన బాధ్యత గృహ యజమానిగా ఉందని అన్నారు. గ్రామంలో పోలింగ్ రోజున సెక్షన్ 144 సి.ఆర్‌పీ.సి. సెక్షన్ 30 ఏపీ పోలీస్ ఆక్ట్ అమలులో ఉంటుందని ఈ ఉత్తర్వులను పాటించని వారికి ఎన్నికల నియమావళి ప్రకారం వారిపై చర్య తీసుకుంటామని ఎస్ఐ తెలిపారు.

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా సహకరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న సిఐ,ఎస్ఐ

**పాములపాడు, మేజర్ న్యూస్ :** మే13న జరిగే సార్వత్రిక ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరిగేలాఅన్ని రాజకీయ పార్టీల నాయకులు పోలీసులకు సహకరించాలని ఆత్మకూరు రూలర్ సీఐ నాగ భూషణం సూచించారు. శుక్రవారం స్థానిక పాములపాడు పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ అశోక్ అధ్యక్షతన అన్ని రాజకీయ పార్టీల నాయకులతో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా సీఐ నాగభూషణం మాట్లాడుతూ ప్రచారాలు ముగిసే వరకు ఎన్నికల రోజున అన్ని రకాల జాగ్రత్తలు పాటించాలన్నారు. ఘర్షణలకు, గొడవలకు పాల్పడవద్దన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తమ దష్టికి తీసుకురావాలన్నారు. పోలింగ్ ఏజెంట్లుగా విద్యావంతులను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఘర్షణలను ఎవరు ప్రోత్సహించిన చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. నాయకులు ముఖ్యంగా యువతను అదుపులో ఉంచుకోవాలన్నారు. ఓటర్లను భయపెట్టకుండా ప్రజాస్వామ్య పద్ధతిలో ఓట్లు అభ్యర్థించాలన్నారు. పోలీసు సిబ్బందికి అన్ని విధాల సహకరించాలన్నారు. ఎన్నికల రోజున పోలింగ్ కేంద్రంలో తుది నిర్ణయం పోలింగ్ ఆఫీసర్‌దే అని వారి ఆదేశానుసారం నడుచుకోవాలన్నారు. మీకు న్యాయం జరగలేదనిపిస్తే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయాలన్నారు. కొత్త వ్యక్తులను గ్రామాలలోనికి రానివ్వకూడదన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,వైసిపి, బిజెపి, జనసేన పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# మన నంద్యాల ..మన అభ్యర్థి

**– వైఎస్సార్‌సీపీ అభ్యర్థి శిల్పా రవిచంద్ర కిశోర్ రెడ్డి**



శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి

**నంద్యాల, మేజర్‌న్యూస్‌బ్యూరో :** రాజకీయాలకు కొత్త అయినా తండ్రి శిల్పా మోహన్‌రెడ్డి నుంచి ఎంతో నేర్చుకున్నాను. నంద్యాల ఎంతో ప్రశాంతమైనది. ప్రజలు శాంతి కాముకులను కోరుకుంటారు. ఆ దిశగానే శిల్పా కుటుంబం నుంచి రాజకీయ జీవితాన్ని కొనసాగిస్తున్నాను. తన తండ్రి గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఉన్నపుడు పార్టీలకు అతీతంగా ప్రభుత్వ పథకాలను అందించారు. తండ్రి నుంచి లభించిన వారసత్వంగా పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలను అందించాను. తన పినతండ్రి శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి నుంచి రాజకీయాల్లో మెలకువలను నేర్చుకున్నాను. శిల్పా కుటుంబం నుంచి రెండవ తరం నాయకుడుగా 2019 సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి మొదటి విజయాన్ని అందుకున్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు శిల్పా సంస్థలతో సేవలు అందించాను. రెండవసారి అసెంబ్లీ బరిలో దిగారు. మన నంద్యాల వైసీపీ అభ్యర్థి శిల్పా రవి చంద్ర కిషోర్‌రెడ్డి పర్సనల్ టచ్‌ను సూర్య న్యూస్ అందిస్తుంది.

**పేరు:** శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి
**విద్యార్హత:** పిజి డిప్లమా బిజినెస్ మేనేజ్‌మెంట్
**పుట్టిన తేది:** 18 సెప్టెంబర్ 1983
**పుట్టిన ఊరు:** పేరుసోముల, కర్నూలు జిల్లా
**తల్లిదండ్రులు:** శిల్పా చంద్ర మోహన్ రెడ్డి, రమాదేవి
**పెళ్లిరోజు:** 9 ఆగష్టు 2009
**భార్య:** శిల్పా నాగిని రవి సింగారెడ్డి
**సోదరి:** శిల్పారెడ్డి
**కుమార్తె:** సస్య
**కుమారుడు:** ఇషియార్
**డ్రస్:** కంపర్టబుల్
**ఆహారం:** నాన్‌వెజ్
**రాజకీయ ప్రవేశం:** 2019
**ఆటలు:** క్రికెట్, వాలీబాల్
**వాహనం:** పోస్టుకయాన్
**ఇష్టమైన నేత:** వైఎస్సార్, శిల్పా మోహన్‌రెడ్డి, వైఎస్ జగన్
**ఇష్టమైన ప్రదేశం:** నంద్యాల
**స్పూర్తి:** వైయస్ఆర్
**హాబీలు:** పుస్తక పఠనం

# ఆళ్లగడ్డలో విజయవంతమైన టిడిపి రోడ్ షో

**రోడ్ షోలో పాల్గొన్న బైరెడ్డి శబరి, భూమా అఖిలప్రియ, జగత్ విఖ్యాత్ రెడ్డి, ఇరిగెల రాంపుల్లారెడ్డి, సిపి శ్రీనివాసరెడ్డి**



రోడ్ షోలో పాల్గొన్న కూటమి అభ్యర్థులు బైరెడ్డి శబరి, అఖిలప్రియ,

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థులను (తమను) గెలిపించాలని ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి, ఆళ్లగడ్డ అసెంబ్లీ అభ్యర్థి భూమా అఖిలప్రియ లు ఓటర్లను కోరారు. శుక్రవారం పట్టణంలో టిడిపి.. జనసేన ఉమ్మడిగా నిర్వహించిన రోడ్‌షో విజయవంతమైన. ఈ సందర్భంగా పాత బస్టాండ్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో నంద్యాల పార్లమెంటు టిడిపి అభ్యర్థి బైరెడ్డి శబరి, ఆళ్లగడ్డ టీడీపీ అభ్యర్థి భూమా అఖిలప్రియ మాట్లాడుతూ మే 13న జరిగే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై రెండు ఓట్లు వేసి గెలిపించాలని వైకాపా దుర్మార్గపు పాలనను పారద్రోలాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. రాష్ట్రం అభివృద్ధి కావాలంటే టిడిపి కు పట్టం కట్టాలన్నారు. తాలూకా జనసేన ఇంచార్జి ఇరిగెల రాంపుల్లారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ ఒకసారి అవకాశం ఇవ్వండి అంటూ నమ్మించి అందరిని మోసం చేశారన్నారు. సైకో ప్రభుత్వాన్ని పారద్రోలాలని.. ఆళ్లగడ్డలోని సైకోలను కూడా మీ ఓటుతో తరిమి కొట్టాలన్నారు. ఆళ్లగడ్డ టిడిపి అభ్యర్థి భూమా అఖిలప్రియను, ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరిలనుగెలిపించాలన్నారు. తాలూకా యువ నాయకులు భూమా జగత్ విద్యాత్ రెడ్డి మాట్లాడుతూ ఈ జన సందోహాన్ని చూస్తుంటే వైకాపా పార్టీ వారికి బట్టలు సర్దుకునే సమయం ఆసన్నమైందన్నారు. రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ‌స్ ను చేశారని విమర్శించారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసే నాయకులు కావాల్నా ..దోచుకునే నాయకులు కావాలో ప్రజలు ఆలోచించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కాటన్ బోర్డు బోర్డు మాజీ సభ్యులు సిపి శ్రీనివాసరెడ్డి, జనసేన పార్టీ తాలూకా అధికార ప్రతినిధి ఇరిగెల సూర్యనారాయణ రెడ్డి, ఎస్వీ ప్రసాద్‌రెడ్డి, అనంత రామ సుబ్బారెడ్డి, కౌన్సిలర్ హుస్సేన్ భాష, మాజీ జెడ్పిటిసి చాంద్ భాషా, కాంట్రాక్టర్ నన్నే బాయ్ గారి జిలాని,ఆళ్ల నాగశ్రీనివాసులు,సింగంభరత్‌రెడ్డి, నల్లగట్ల రామ్మోహన్ రెడ్డి, రాము యాదవ్, ఎన్నారై గౌరు రామకృష్ణారెడ్డి, గంగుల పృథ్వీరాజ్ కుమార్ రెడ్డి, గంగుల ప్రహ్లాద రెడ్డి, బద్రి సుధాకర్ రెడ్డి, పెట్రోల్ బంక్ రామకృష్ణారెడ్డి, డాక్టర్ రామ్ గోపాల్ రెడ్డి, లింగం దిన్నె మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు, చింతకుంట జాఫర్ రెడ్డి, చింతకుంట రామ శేఖర్‌రెడ్డి, బాచాపురం శేఖర్ రెడ్డి, రామాచారి, మనోహర్ ఆచారి,తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ అధికారంలోకి వస్తే ఆడబిడ్డ నిధి కింద ప్రతి నెల రూ.1500



ప్రచారం నిర్వహిస్తున్న బీసీ క్షీరారెడ్డి

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్:** బనగానపల్లె తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బీసీ జనార్ధన్ రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన ప్రజాగళం కార్యక్రమంలో బీసీ ఇందిరమ్మ పాల్గొన్నారు. ముందుగా గ్రామ టీడీపీ, జనసేన నాయకులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా బీసీ ఇందిరమ్మ మాట్లాడుతూ మహిళా శక్తి పథకం ద్వార ప్రతి కుటుంబంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఆడపడుచుకి ఆడబిడ్డ నిధి కింద నెలకు 1500 నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో తెలుగుదేశం ప్రభుత్వం జమ చేస్తుందని పేర్కొన్నారు. దీనితోపాటే తల్లికి వదనం పథకం కింద ఇంట్లో ఎంత మంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒక్కొక్కరికి ఏడాది కి రూ. 15000లు అంతేకాకుండా అన్నదాత పథకం ద్వార రాష్ట్రంలో ప్రతి రైతుకు ఏడాదికి 20వేల రూపాయల ఆర్థిక సాయం అందించాలని తెలుగుదేశం నిర్ణయించిందని తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చాక నెలకి 4వేల ఫించన్ ఇంటి దగ్గర అందజేస్తుంది అంతేకాకుండా ఏప్రిల్ నెల నుంచే 4వేలు ఫించన్ ఇస్తుంది పెంచిన 1000 రూపాయలు ఏప్రిల్, మే, జూన్ నెలతో కలిపి మొదటి నెల జులై ఒకటి నుంచే 4000వేల ఫించన్ ఇస్తుంది పెంచిన 1000 రూపాయలు ఏప్రిల్, మే, జూన్‌తో కలిపి మొదటి నెల జులై ఒకటిన 7000 ఫించన్ అంద జేస్తుంది. దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి 3 గ్యా సిలిండర్లను ఉచితంగా ఇస్తార ని తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం పథకం ద్వార స్థానిక బస్సుల్లో మహిళందరికీ టికెట్టు లేని ప్రయాణసౌకర్యం తెలుగుదేశం ప్రభుత్వం వస్తే కల్పిస్తుందని తెలిపారు. ఇక 2024లో టీడీపీ , జనసేన పార్టీలు కలిసి ప్రజా ప్రభుత్వాన్ని స్థాపించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అధినేత చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాతో ప్రజల జీవితాల్లో మార్పు రావడం తథ్యమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా 6 భవిష్యత్తు గ్యారంటీ పథకాల గురించి ప్రజలకు వివరించారు.

# టీజీ భరత్‌ను గెలిపించండి

★ ముస్లింలకు అండగా నిలబడతాడు
★ ప్రముఖ వ్యాఖ్యాత బిఆర్ సిరాజ్

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి :** కర్నూలు నగరంలో ముస్లింలకు అండగా నిలిచే తెదేపా అభ్యర్థి టి.జి.భరత్‌ను గెలిపించాలని ముస్లింలకు ప్రముఖ వ్యాఖ్యాత బిఆర్ సిరాజ్ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం నగరంలోని జమ్మిచెట్టు వద్ద 'ఓ ముస్లిం సోదరా నీ గమ్యం ఎటు' పేరుతో నిర్వహించిన కార్యక్రమంలో టి.జి.భరత్‌తో కలిసి సిరాజ్ పాల్గొని ప్రసంగించారు. ఈ సభకు పెద్ద ఎత్తున ముస్లింలు హాజరయ్యారు. కులం, మతం చూసి ఓటు వేయడం మూర్ఖత్వమని ఆయన చెప్పారు. కర్నూలు ప్రజలకు కష్టం వస్తే నేనున్నాంటూ అండగా నిలబడే టిజి భరత్ లాంటి వ్యక్తిని గెలిపించుకోవడం అందరి బాధ్యత అని ఆయన అన్నారు. భాజపా పొత్తు సాకు చూపిస్తూ భరత్‌కు ఓటు వేయవద్దని ప్రచారం వైకాపా ప్రచారం చేయడం తప్పని ఆయన పేర్కొన్నారు. తాను ఇప్పటి దాకా ఎంతో మంది వైసీపీ అభ్యర్థుల తరపున ప్రచార సభలో పాల్గొన్నానని ఆయన చెప్పారు. మొట్టమొదటిసారి టి.జి.భరత్ తరపున మాట్లాడుతున్నానని తెలిపారు. తన ను ఈ కార్యక్రమానికి రావద్దంటూ బెదిరింపు ఫోన్ కాల్స్ వచ్చాయని, మెసేజ్‌లు కూడా వచ్చాయని ఆయన చెప్పారు. తాను ఎవరి కోసం కర్నూలుకు వస్తున్నానో ఆయన సరైన వ్యక్తి కావడంతోనే బెదిరింపులకు భయపడకుండా సభలో పాల్గొంటున్నానని ఆయన చెప్పారు. టిజి కుటుంబం ఎప్పుడూ ముస్లింలకు కీడు చేయలేదన్నది కర్నూలు నగర ముస్లింలందరికీ తెలుసునని ఆయన అన్నారు. వారు ముస్లింలను స్నేహితులుగానే చూశారు తప్ప శత్రువులుగా చూడలేదని ఆయన చెప్పారు. భరత్ గెలిచాక ముస్లింలకు అన్యాయం జరిగితే తనకు ఫోన్ చేయాలని సిరాజ్ చెప్పారు.



సభలో ఎమ్మెల్సీ ఇక్బాల్ మాట్లాడుతూ ముస్లిం రిజర్వేషన్లపై వైసీపీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. ముస్లింలు తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని ఆయన కోరారు. తెదేపాను గెలిపించాలని కోరారు. టి.జి.భరత్ మాట్లాడుతూ ఐదేళ్ల జీవితం బాగుండాలంటే సరైన వ్యక్తిని ఎమ్మెల్యేగా గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రజలంతా తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని, అభివృద్ధి చేసి చూపిస్తానని ఆయన తెలిపారు.

### ఔట్‌డోర్ స్టేడియంలో
## డిస్పాచ్ కేంద్రం ఏర్పాటు

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా 137 కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి పోలింగ్ సామాగ్రి డిస్పాచ్‌కేంద్రాన్ని నగరంలోని ఔట్‌డోర్ స్టేడియంలో ఏర్పాటు చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి భార్గవతేజ అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి అవగాహన కల్పించారు. డిస్పాచ్ కేంద్రంలో సెక్టార్ల వారీగా కౌంట్లను ఏర్పాటు చేసి పోలింగ్ కేంద్రాలకు అవస రమయ్యే ఎన్నికల సామాగ్రిని పంపిణీ చేయడం జరగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, పీవోలు, ఏపీవోలు తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న భార్గవతేజ



మహానందిలో భారీ వర్షానికి ఇంటిపై పడ్డ భారీ వృక్షాలు

## మహానందిలో గాలి వాన బీభత్సవం
### – నేలవాలిన భారీ వృక్షాలు

**మహానంది, మేజర్‌న్యూస్:** మహానంది మండలంలో భారీ ఈదురు గాలులు, భారీ వర్షం కురిసింది. శుక్రవారం మధ్యాహ్నం 3గంటల సమయంలో గాలి, వాన బీభత్సం లేపింది. ఈ గాలి వానకు భారీ వృక్షాలు నేలవాలాయి. మహానందిలోని ఈశ్వర్ నగర్ కాలనీలో వెంకటేశ్వర్లు ఇంటిపై భారీ వృక్షాలు రెండు పడ్డాయి. ఇల్లు పాక్షికంగా దెబ్బతింది. అలాగే అరటి చెట్లు, బొప్పాయి నేలవాల డంతో రైతన్నలు భారీగా నష్టపోయారు. గత నాలుగు రోజులుగా మహానంది మండలంలో గాలి వాన బీభత్సవం లేపుతోంది. వందల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లింది. ప్రకృతి చల్లబడడంతో మనుష్యులు సంతోషించినా రైతన్న మాత్రం ఆవేధనకు గురవుతున్నాడు. ప్రభుత్వం రైతన్నను ఆదుకోవాలని కోరుతున్నారు. అలాగే విద్యుత్తు శాఖకు కూడా స్తంభాలు నేలవాలి నష్టపరిచాయి.

### రాఘవుని భక్తులకు
# నిలువు దోపిడి



★ వసతి అద్దెల్లో అందెవేసిన చెయ్యి
★ ప్రైవేట్ లాడ్జిలదే ఇష్టారాజ్యం
★ 24 గంటల అద్దె వేల రూపాయల్లో
★ మఠం రూములకు కొరత
★ వేసవి సెలవుల్లో పోటెత్తిన భక్తులు
★ వ్యాపారాలు కలకల.. సౌకర్యాలు వెలవెల

**మంత్రాలయం, ఎమ్మిగనూరుప్రతినిధి, మేజర్‌న్యూస్:** తుంగభద్రమ్మ వెలవెలబోతుంది. మంత్రాలయం భక్తులకు నీళ్ల కరువు కల్లకు కనిపిస్తుంది.. వేసవి సెలవులు కావడంతో కర్నాటక, మహారాష్ట్ర, తెలంగాన, తమిళనాడు లాంటి సుదూర ప్రాంతాల నుండి భక్తులు తండోపతండాలుగా నిత్యం తరలివస్తున్నారు.. వసతులు మాత్రం భక్తులకు కరువయ్యాయి. కనీసం స్నానం ఆచరించడానికి నీళ్లు లేవు.. తాగేనీరు సైతం కొని తాగాలి.. అంతేకాక వసతి గృహాలు శ్రీమఠంకు సంబందించినవి ముందుగానే డోనర్లు చేతిలోకి వెళ్లి వుంటాయి. అన్న అరకొర రూంలతో భక్తులకు వసతి సౌకర్యాలు అందడంలేదు. ఇదే అదునుగా సందిట్లో సడేమీయాలుగా ప్రైవేట లాడ్జ యజమానులు, గుత్తేదారులు బక్తులను నిలువునా దోచుకుతింటున్నారు. భక్తితో వచ్చిన వారికి ఇక్కడ ముడుపు జాతర కాస్తా ఆందోళన కలిగిస్తుంది. శ్రీ మఠం వసతి గృహాలు మాత్రం 300 రూపాయలనుండి 1300 రూపాయల వరకు ఏసి, నాన్‌ఏసి రూములు 24 అద్దెతో లబిస్తాయి. ఇక ప్రైవేట వసతి గృహాలు మాత్రం ముట్టుకుంటే ధరలు బగ్గుమంటున్నాయి. ఒక్కో అద్దెరూం.. 3000 రూపాయల నుండి 5 వేల వరకు పెంచేసి రాఘవేంద్రుని భక్తులనుండి వారు కల్పతరువుగా సంపాదనకు మార్గాలు వేసుకున్నారు. ఏసి రూంలు మాత్రం 6 నుండి 7 వేల రూపాయలతో అద్దె పెంచేసుకున్నారు. అక్కడ కనీసం నీటి వసతి కూడా ఉండకున్నా వారు మాత్రం నిర్లక్ష్యపు సమాదానంతో భక్తులను 24 గంటల వరకు వేదించడం పనిగా పెట్టుకున్నారు. ఎవరైనా ఎదురు చెబితే అద్దెగదులు ఎలా దొరకవని ఇష్టం ఉంటే ఉండండి.. లేకపోతే వెల్లండి అంటూ కొందరూ ఊకరించడం కూడా భక్తులను కించపరిచేలా ఉంది. ఇక మద్యదళారులు వ్యవస్థ మంత్రాలయం నుండి ఎమ్మిగనూరు ప్రాంతానికి చేరుకుంది.. అక్కడ భక్తులకు వసతులు అందకుంటే మంత్రాలయంకు 22 కి. మీ దూరాన ఉన్న ఎమ్మిగనూరులోని ప్రైవేట లాడ్జలకు పంపడంతో కూడా ఇక్కడ లాడ్జ యజమానులు కూడా అద్దెలను అమాంతంగా పెంచేస్తున్నారు. ఏ రోజు ఎలాంటి అద్దెలు వసూలు చేస్తారో అంతుపట్టడం లేదు.మొత్తానికి మంత్రాలయం చేరుకునే భక్తులతో శ్రీమఠం అహల్లాదకరంగా ఉంటే వ్యాపారాలు కలకలాడుతున్నాయి. కాని భక్తులను మాత్రం అందరూ కలిసి నిలువు దోపిడి చేస్తున్నారు. ఇదంతా అధికార యంత్రాంగా చూస్తూ పట్టనట్లు వ్యవహరిస్తుంది అని ఆరోపణలు ఉన్నయి.



### కోట్ల కుటుంబానికి రూ. కోట్లు లేకపోయినా
# ప్రజల హృదయాల్లో ఉన్నాం : కోట్ల

◆ కోట్ల అసెంబ్లీకి - బుగ్గన ఇంటికి తప్పదు : కోట్ల
◆ కోట్ల కుటుంబాన్ని విమర్శించే స్థాయి బుగ్గనకు లేదు



**బేతంచెర్ల, మేజర్‌న్యూస్ :** కోట్ల కుటుంబానికి రూ. కోట్ల రూపాయలు లేకపోయినా జిల్లా ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర ఉందని, కోట్ల కుటుంబాన్ని విమర్శించే స్థాయి బుగ్గనకు లేదని డోన్ టిడిపి అభ్యర్థి కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి, డోన్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ అన్నారు. శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా స్థానిక టిడిపి కార్యాలయం నుండి కొత్త బస్టాండ్ మీదుగా భారీ జన సంద్రోహంతో పాత బస్టాండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ లో బహిరంగ సభలో మాట్లాడుతూ మే 13న జరిగే పోలింగ్ లో డోన్ టిడిపి అభ్యర్థి కోట్ల అసెంబ్లీకి, ఆర్థిక మంత్రి బుగ్గలను ఇంటికి పంపే సమయం ఆసన్నమైందని ప్రజలకు పిలుపునిచ్చారు. ఆర్థిక మంత్రి బుగ్గన మంత్రి హెూదాలో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నామనే ముసుగులో ఆయన ఆర్థికంగా అభివృద్ధి చెందారని విమర్శించారు. కోట్ల కుటుంబం ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా సేవలు అందించిందని, కేంద్ర మంత్రిగా కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి, డోన్ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ ప్రజలకు సేవ చేసిందని అలాంటి కుటుంబాన్ని వ్యంగ్యంగా మాట్లాడుతూ కోట్ల కుటుంబాన్ని నాన్ లోకల్ అంటూ విమర్శించడం ఆయన విజ్ఞతకే నిదర్శనమని అన్నారు. రాజకీయాల్లో ఎవరికైనా ఓటమి గెలుపు తప్పదని అలాంటి సందర్భంలో వ్యక్తిగతంగా విమర్శించడం సరైంది కాదని అన్నారు. ఆర్థిక మంత్రి బుగ్గన సొంతం మండలంలోనే



కోట్ల పిలుపుమేరకే భారీ జన సందోహం వచ్చారంటే ప్రజల హృదయాల్లో కోట్ల ఉన్నారా బుగ్గన ఉన్నారా తెలుసుకో బుగ్గన అన్నారు. మంత్రి హెూదాలో ప్రజలకు సేవ చేయాలి తప్ప కక్ష సాధింపు చర్యలకు పాల్పడడం బుగ్గనకే సాటిని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అరాచక పాలన సైకో పాలన చేస్తుంటే, డోన్ నియోజకవర్గంలో బుగ్గన అభివృద్ధి ముసుగులో అవినీతికి పాల్పడడం ప్రతిపక్ష నాయకుల పైన వారి వ్యాపారాల పైన అధికారులతో దాడులు చేయించడం దారుణమని అన్నారు. గత రెండు నెలల నుంచి కోట్లా కుటుంబాన్ని వ్యంగంగా విమర్శిస్తున్నావని మేము మాట్లాడితే తట్టుకోగలవా అంటూ ఘాటుగా విమర్శించారు. కోట్ల కుటుంబానికి కుల మత ప్రాంత తారతమ్యం ఉండదని సమస్య ఉందని ఇంటి దగ్గరికి ఎవరు వచ్చిన ఆదరించి పెట్టేడు అన్నం పెట్టడం తప్ప స్వార్ధ రాజకీయాలు చేయమని అన్నారు .40 ఏళ్ల రాజకీయంలో కోట్ల కుటుంబం కూడా అవినీతికి పాల్పడి ఉంటే లక్షల కోట్లు సంపాదించే వాళ్ళమని, కేవలం ఐదు సంవత్సరాల్లో ఆర్థిక మంత్రిగా పనిచేసి సొంత వ్యాపారాలను, భూ దోపిడీ, చేసిన ఘనత నీకే దక్కుతుందని అన్నారు. బేతంచెర్ల మండలంలో జమీందారీ వ్యవస్థ నడుపుతూ నీకు అడ్డు వచ్చిన నాయకులపై అక్రమ కేసులు పెట్టడం పోలీసులతో బెదిరింపులకు పాల్పడడం నీకే దక్కుతుందని అన్నారు. 2009 ఎన్నికల్లో డోన్ ఎమ్మెల్యేగా కోట్ల సుజాతమ్మ సమయంలో కోట్ల కుటుంబం దగ్గరికి వచ్చి నీ సొంత పనులు చేయించుకోలేదా అన్నారు. పాణ్యం సిమెంట్ ఫ్యాక్టరీని ఆక్రమించుకొని సొంతం మండల నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించకుండా వేరే ఇతర రాష్ట్రాల వారికి ఉపాధి కల్పించడం ఎంతవరకు న్యాయమని అన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పాణ్యం సిమెంట్ ఫ్యాక్టరీలో స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. ఎన్నికల ప్రచారంలో బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డి ప్రతిపక్ష నాయకులకు, టిడిపి పార్టీలోకి వచ్చిన నాయకులకు రిటర్న్ గిఫ్ట్ ఇస్తానని బెదిరిస్తున్నాడని కోట్ల సుజాతమ్మ ఉండగా నీ ఆటలు సాగవని హెచ్చరించారు. అనంతరం మే 13న జరిగే పోలింగ్ లో డోన్ టిడిపి అభ్యర్థిగా కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శభరికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కోట్ల కుమార్తె కోట్ల చిత్రమ్మ పట్టణ అధ్యక్షురాలు బుగ్గన ప్రసన్నలక్ష్మి, మండల కన్వీనర్ ఉన్నాం యల్లా నాగయ్య, పోలూరు రాఘవరెడ్డి, షేక్షావలి చౌదరి, జాకిరుల్లా బేగ్ మేకల నాగరాజు, రవీంద్ర నాయక్, జనసేన నాయకులు చల్లా మద్దిలేటి అధిక సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.